తిరుపతి కలెక్టరేట్ ఎదుట సిపిఎం, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వి.నాగరాజు, సుబ్రమణ్యం, కె.వేణుగోపాల్, ఎస్.జయచంద్ర, ఎన్.మాధవ్, పి.బుజ్జి, పి.హేమలత, ఎన్.గురుప్రసాద్, సిఎం దేవానంద్, ఎన్.శ్రీనివాసులు, మునిరామిరెడ్డి

టిటిడి ఈవో బదిలీ..?

బ్రహ్మోత్సవం అయిన వెంటనే మార్పులు

మాతృసంస్థకు వెళ్లనున్న శ్యామలరావు

ముద్దాడ, వినయ్‌చంద్ పేర్లు పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య కార్యనిర్వహణాధికారి జె.శ్యామలరావుకు బదిలీ తప్పేలా లేదు. గతంలో ఏ ఈవో వచ్చినా రెండేళ్ల కాలం పూర్తి చేసుకుని వెళ్లేవారు. అయితే శ్యామలరావు మాత్రం ఏడాదికే బదిలీ అవుతారన్న చర్చ నడవడం గమనార్హం. రెండు నెలల ముందే బదిలీ కావాల్సి ఉండగా, బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌లో జరగనున్న నేపథ్యంలో అప్పటివరకూ ఉంచాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తోంది. తిరిగి మాతృసంస్థకే వెళ్లే అవకాశం ఉంది. ఈవో బదిలీ అవుతారని చర్చ నడుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పేషీలో పనిచేస్తున్న సీనియర్ ఐఎఎస్ ముద్దాడ రవిచంద్ర, గతంలో తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి ప్రస్తుతం దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఉన్న వినయ్‌చంద్ పేర్లు వినిపిస్తున్నాయి.

తొలినుంచి సమన్వయ లోపమే

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టిటిడికి ఏరికోరి శ్యామలరావును ఈవోగా నియమించారు. ముఖ్యమంత్రి ఊహించినట్లే పరిపాలనలో దిట్ట అయినా, అధికారులను కలుపుకుని పనిచేయడంలో శ్యామలరావుకు మైనస్. కల్తీలడ్డు, వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట, గోశాలలో గోవులు చనిపోవడం వంటి ప్రధాన అంశాల్లో ఈవో శ్యామలరావు సమర్ధవంతంగా, ధీటుగా టిటిడికి అనుకూలంగా ఎదుర్కోలేకపోయారన్న చర్చ ఉంది. తనతో పాటు రిటైర్ అయిన ఆరుగురు అధికారులకు వివిధ విభాగాలను అప్పగించి వారు చెప్పిందే చేస్తూ, ఇతర అధికారులను బదనాం చేశారు. టిటిడిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం పది నెలల క్రితమే ఆదేశాలు జారీ చేసినా తుంగలో తొక్కారు. ఎస్వీబీసీ ఛానల్ సంబంధించి అవినీతి అక్రమాలు జరుగుతున్నా జోక్యం చేసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. వైసిపి అధికారంలో ఉన్నపుడు అప్పటి పాలకమండలి సభ్యులకు అనుకూలంగా ఉన్న అధికారులనే కొనసాగించడం, వారు చెప్పిందే వినడం లాంటివి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర 'మైనస్' అయ్యింది. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలను కలుపుకుని పోకుండా, వారు ఏది చెప్పినా వ్యతిరేకంగా పదేపదే చేసేవారని తెలుస్తోంది. పాలకమండలి నిర్ణయాలనూ ఖాతరు చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించారన్న చర్చా ఆయనపై జరుగుతోంది. ముఖ్యంగా తొక్కిసలాట ఘటనలో ముఖ్యమంత్రి సైతం సీరియస్‌గా టిటిడి పరిపాలనా భవనానికి వచ్చి ఘటనపై సమీక్షిస్తుంటే, ఆయన ముందే ఛైర్మన్, ఈవోలు ఇరువురూ వివాదాలు ఆడుకోవడం సిఎంకు కోపం తెప్పించింది. వాస్తవానికి అప్పట్లోనే బదిలీ అవుతారని చర్చ నడిచినా, ముఖ్యమంత్రి ఏరికోరి తెచ్చుకున్న అధికారి కావడంతో ఇప్పటివరకూ కొనసాగించారని తెలుస్తోంది. ఏదిఏమైనా అతి త్వరలోనే ఈవో బదిలీ అవుతారని సర్వత్రా చర్చ నడుస్తోంది.

నిన్ను నిజంగానే డాక్టర్లు పరీక్షించారా..?

- రెండు చేతుల్లేని వ్యక్తికీ పింఛన్ తొలగింపు
- నిరసన తెలిసిన వారిని చూసి కలెక్టర్ ఆశ్చర్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

'నిజంగా నిన్ను డాక్టర్లు పరీక్ష చేశారా..? పింఛన్ ఆపేస్తూ నీకు నోటీసు పంపారా..? ఇంత వికలత్వం ఉంటే పింఛన్ నిలిపేశారా..?' అని కలెక్టర్ వెంకటేశ్వర్ స్వయంగా ఆశ్చర్యపోయిన సంఘటన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వికలాంగుల నిరసన సందర్భంగా చోటు చేసుకుంది. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో బాధిత వికలాంగులు 'పింఛన్ పునరుద్ధరించండి మహాప్రభో' అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈ నిరసన కార్యక్రమాన్ని కళ్లారా చూసిన కలెక్టర్ వెంకటేశ్వర్ ఓ వికలాంగుని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో రెండు చేతులు పోగొట్టుకున్న తిరుచానూరు గ్రామ పంచాయతీకి చెందిన బాబును కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీన్ని బట్టే పింఛన్ల రీ వెరిఫికేషన్ ఎంత పారదర్శకంగా జరిగిందో అర్థమవుతోంది. అధికారులు, డాక్టర్ల నిర్లక్ష్యం వికలాంగుల జీవితాలతో ఆటాడుకున్నట్లయ్యింది.

రెండు చేతుల్లేనోడికి పింఛన్ తొలగించారు సారూ...

రెండు చేతుల్లేవు సామి

బాబు, తిరుచానూరు పంచాయతీ

గడిచిన 15 ఏళ్లుగా విద్యుత్ షాక్ తో రెండు చేతులు పోగొట్టుకొని ప్రభుత్వం ఇచ్చే పింఛన్ పై ఆధారపడి నా భార్య, ఇద్దరు పిల్లలు బతుకుతున్నాము. రీ వెరిఫికేషన్ పేరుతో పిలిపించి నన్ను దూరం నుండే చూసి ఏమీ మాట్లాడకుండా పంపించేశారు. ఇప్పుడేమో నాకు పింఛన్ రద్దు అయ్యింది అని నోటీసులు ఇచ్చారు. రెండు చేతులు లేని నేను ఏ పని చేసుకుని నా కుటుంబాన్ని పోషించుకోవాలి. ప్రభుత్వం ఒక్కసారైనా ఆలోచించాలి కదా. రెండు చేతులు పోగొట్టుకుంటే వికలత్వం ఉండదా?. రూ.75 రూపాయల నుండి పింఛను తీసుకుంటున్నాను. అధికారులు దయవుంచి నా పింఛను పునరుద్ధరించండి.

నా బిడ్డ కదల్లేదు : మల్లీశ్వరి, దామలచెరువు

నా బిడ్డ ఎం. తేజస్విని ఎక్కడ కూర్చుంటే అక్కడే ఉండాల్సిందే. ఎందుకంటే పుట్టుకతోనే పూర్తి వికలాంగురాలు. డిసెంబర్ 11, 2015న నా బిడ్డకు సదరం సర్టిఫికెట్ లో 100 శాతం వికలత్వం ఉందని ఎస్వీ మెడికల్ కళాశాల వారు సదరం సర్టిఫికెట్ ను ఇచ్చారు. ఆ సర్టిఫికెట్ తో ఇప్పటివరకు నా బిడ్డకు పింఛను ఇస్తున్నారు. ఇప్పుడు 100 శాతం వికలత్వం ఉన్నా, పింఛను రద్దు చేస్తున్నట్లు నోటీసులు ఇచ్చారు. అధికారులను అడిగితే అన్ని ధవపత్రాలు సరిగా ఉంటే మళ్ళీ అప్పీల్ చేసుకోవాలని చెబుతున్నారు. ఇదేంటో నాకు అర్థం కావడం లేదు. నా బిడ్డ పింఛన్ ను తిరిగి పునరుద్ధరించండి.

కాలు విరిగిపోయింది : సహదేవయ్య, తిరుపతి జిల్లా

నాకు ఎటువంటి వైకల్యం లేనప్పుడు సమస్యల్లో ఉన్నవారికి అండగా నిలిచి సాయం చేసిన వాడిని. నేడు దురదష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరగడంతో ఒక కాలు విరిగిపోయింది. వైద్యులు శస్త్ర చికిత్స చేసి నా కాలులో రాడ్డును బిగించారు. అప్పటినుండి వికలాంగ పింఛన్ ను ప్రభుత్వం నుండి పొందుతున్నాను. ఇన్నేళ్లు వచ్చిన పింఛను ఇప్పుడు నాకు రాదు అంటున్నారు. ఏమంటే వికలాంగ శాతం లేదని చెబుతున్నారు. పింఛన్ల రీ వెరిఫికేషన్‌లో ఏమీ అడగకుండానే నన్ను పంపించేశారు. ఇప్పుడు నోటీసు ఇచ్చి పింఛను రాదంటున్నారు. దయవుంచి అధికారులు నా పింఛన్ ను పునరుద్ధరించండి.

తిరుమలలో..

పారదర్శకతకే 'స్మార్ట్' రేషన్‌కార్డులు

ప్రజాశక్తి - యంత్రాంగం

క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్‌కార్డులను సోమవారం ఉదయం ఎన్జీవో కాలనీలో ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. పారదర్శకతకే స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో రేషన్‌కార్డుదారుని వివరాలు, రేషన్ ఎపుడు, ఎక్కడ తీసుకున్నారు అనే వివరాలు స్పష్టంగా తెలుస్తాయన్నారు. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా రేషన్‌ను పేదలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తిరుపతి నగరంలో 66,243 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు అందిస్తున్నట్లు చెప్పారు. వీరికి నగరంలోని 102 చౌక దుకాణాల ద్వారా రేషన్‌ను ప్రతి నెలా అందిస్తున్నట్లు చెప్పారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెలా 26వ తేదీ నుంచి 31 వరకూ ఇంటివద్దకే రేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రాజు, తహసిల్దారు సురేష్ కుమార్ పాల్గొన్నారు.

- తిరుమల బాలాజీనగర్ కమిటీ హాలు వద్ద 153 డిజిటల్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు సుద్దల రాజు యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి శివషణ్ముగం పాల్గొన్నారు.
- గూడూరులో ఎంఎల్ఎ పాశిం సునీల్‌కుమార్, సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అందజేశారు. ఈనెల 30 వరకూ సచివాలయ సిబ్బంది రేషన్‌కార్డులను లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి ఇస్తారన్నారు. ఆ తరువాత ఆయా రేషన్‌షాపుల్లో సంప్రదించాలని సూచించారు.
- దొరవారిసత్రంలో పోలిరెడ్డిపాలెం పంచాయతీలో తహశీల్దార్ శైలకుమారి ఆధ్వర్యంలో అందజేశారు. 41 రేషన్‌షాపుల్లో 11,594 కార్డులు వచ్చినట్లు తెలిపారు.
- రామచంద్రాపురం మండలంలో 31 రేషన్ షాపుల పరిధిలో 9,600 కార్డులను పార్టీ అధ్యక్షులు ఎం.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండలంలోని కెకెవిపురంలో ఈ కార్యక్రమం జరిగింది. సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ యుగంధర్ పాల్గొన్నారు. పనపాకం పంచాయతీలో తహశీల్దార్ శివరామసుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగింది.
- సత్యవేడులో ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో ఒకేరోజు ఏడు మండలాల్లో సుడిగాలి పర్యటన చేసి పంపిణీ చేశారు. జడ్‌పి ఫైనాన్స్ కమిటీ సభ్యులు, ఎఎంసి మాజీ ఛైర్మన్ డి.ఇలంగోవన్‌రెడ్డి పాల్గొన్నారు.
- ఏర్పేడులో తహశీల్దార్ ఎం.భార్గవి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పేరం నాగరాజునాయుడు, సీనియర్ నాయకులు ధనంజయుల నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

పిపిపి పద్ధతిలో తుడా టవర్స్ అభివృద్ధి

- అర్హులందరికీ టిడిఆర్ బాండ్లు ఇస్తాం
- త్వరలో శెట్టిపల్లి భూముల సమస్య పరిష్కారం
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ రోబోటిక్‌తో పరిశీలన
- గ్రామాల ఆదాయం గ్రామాభివృద్ధికే
- స్కావెంజర్‌కాలనీ డెవలప్‌మెంట్‌కు ఒప్పించండి
- పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'పిపిపి పద్ధతిలో తుడా టవర్స్ జూన్‌కల్లా పూర్తవ్వాలని, టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసి తుడా ఆదాయాన్ని పెంచాలి' అని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. గ్రామాల ఆదాయం గ్రామాభివృద్ధికే ఖర్చు చేయాలన్నారు. సోమవారం ఉదయం తుడా కార్యాలయంలో నగరపాలక సంస్థ ,తుడా అధికారులతో అభివద్ధి పనులు, ప్రజలకు కల్పించాల్సిన వసతులపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. తుడా టవర్స్ , ప్లాట్స్ , దుకాణాల పై వచ్చే అదాయ, వ్యయాలపై తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, వి.సి., జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ లో పారిశుధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కార్మికులకు కల్పించాల్సిన వసతులపై కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. టౌన్ షిప్ లను అభివద్ధి చేసి తుడా ఆదాయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. తుడా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అన్నారు. నెల్లూరు తరహాలో తిరుపతిలోనూ రోడ్ల శుభ్రతకు స్వీపింగ్ మిషన్ లను వినియోగించాలని అన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రజలు తాగే నీరు స్వచ్ఛంగా ఉండాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు అమత పథకంలో 2.0 రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవాడికి కొళాయి కనెక్షన్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో తణుకులో టిడిఆర్ బాండ్ల జారీలో అవకతవకలు జరిగాయని, తిరుపతిలో కొన్ని జరిగితే వాటిని క్షేత్రస్థాయిలో విచారించి అర్హులకు ఇచ్చామన్నారు. 1200కు గాను ఇప్పటివరకూ 700 మందికి ఇచ్చామన్నారు. టిడిఆర్ బాండ్లు అవకతవకలకు పాల్పడిన వారికి చర్యలు తప్పవన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ రూమ్ సంబంధించి ఇతర నిధులు తీసుకొచ్చి పూర్తి చేస్తామన్నారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో ఉండే స్కావెంజర్ కాలనీ గతంలో తాను మంత్రిగా ఉన్నపుడు అభివృద్ధి చేయాలని చూస్తే ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని, ఇప్పటికైనా ప్రతిపక్షాలు సహకరిస్తే స్కావెంజర్ కాలనీ డెవలప్‌మెంట్ చేసి, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తామన్నారు. భూగర్భడ్రైనేజీ లోపల ఏ విధంగా ఉందనేది రోబోటిక్ ద్వారా పరిశీలించి ఎక్కడెక్కడ ఏఏ లోపాలు ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. తిరుపతి నగరాన్ని గ్రేటర్ దిశగా అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు.

తుడా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, సుగుణమ్మ, డాలర్స్ దివాకర్‌రెడ్డి, కమిషర్ మౌర్య

ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కష్ణా రెడ్డి, శ్యాంసుందర్, ఈ.ఈ.లు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి బాధితులు ఆందోళన

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ సోమ వారు ఉదయం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తూడా కార్యాలయానికి వస్తారని తెలుసుకొని పెద్ద సంఖ్యలో శెట్టిపల్లి కార్యాలయానికి బాధితులు చేరుకున్నారు. మంత్రి నారాయణ తుడా ఛాంబర్ లో మున్సిపల్ కార్పొరేషన్ తుడా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉదయం 10 నుంచి 11 30 నిమిషాల వరకు సమీక్ష సాగింది. తర్వాత విలేకరులతో ముచ్చటించేందుకు మంత్రి నారాయణ తుడా ఛైర్మన్ ఛాంబర్ కు రావడంతో శెట్టిపల్లి బాధితులు అతనిని కలిసేందుకు ప్రయత్నించారు. అయితే తుడా సిబ్బంది వారిని అడ్డుకున్నారు. తుడా ఇన్చార్జ్ వైస్ ఛైర్మన్ శుభం బన్సల్, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టిడిపి నేతలు ఓట్ల సురేంద్ర నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికష్ణ వారికి సర్ది చెప్పేందుకు ప్రయత్నించారు. శెట్టిపల్లి ప్లాట్ల లబ్ధిదారులకు జీవో మార్చి ఇవ్వడానికి ఇంకా ఎన్ని రోజులు సమయం పడుతుందని అధికారులను బాధితులు ప్రశ్నించారు. తప్పకుండా న్యాయం చేస్తామని తుడా విసి చెప్పడంతో వారు శాంతించారు. నిరసన కార్యక్రమంలో శెట్టిపల్లి ఇళ్ల పోరాట సాధన కమిటీ నాయకులు రాధాకష్ణ తో పాటు ఎన్ డి శీను, శెట్టిపల్లి బాధితులు ఉన్నారు.

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కరిస్తాం : మంత్రి

శెట్టిపల్లి భూ సమస్యను రెవెన్యూ మంత్రి తాను ఫోన్లో ఇప్పటికే మాట్లాడామని, త్వరలో ఈ సమస్య పరిష్కారం అవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. శెట్టిపల్లి బాధితులు తనను కలిసారని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఆద్యంతం.. ఉత్సాహభరితం..!

రెండోరోజూ హోరాహోరీగా 'ఛాంపియన్షిప్' / పర్యవేక్షించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి - క్యాంపస్

అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు రెండవ రోజు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. ఎస్వీయూలోని తారకరామా స్టేడియం, ఎస్వీ స్కూల్ క్యాంపస్, ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన వివిధ క్రీడాపోటీలను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సోమవారం పర్యవేక్షించారు. తొలుత తిరుపతి ఎస్వీ స్కూల్ క్యాంపస్‌లో జరిగిన ఆర్చరీ పోటీల్లో 4జోన్ల నుంచి 89మంది మెన్ అండ్ ఉమెన్ ఆర్చర్‌లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కాంపౌండ్, రికర్వ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో జరిగిన పోటీలను శాప్ డైరెక్టర్లతో కలిసి శాప్ ఛైర్మన్ పర్యవేక్షించారు. అలాగే ఎస్వీయూ తారకరామా స్టేడియంలో రెండవ రోజు జరిగిన అథ్లెటిక్స్ పోటీలను వీక్షించారు. ఈ పోటీల్లో 4 జోన్ల నుంచి 80మంది మెన్ అండ్ ఉమెన్ అథ్లెట్ లు పాల్గొన్నారు. 100 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, లాంగ్ జంప్, షాట్‌పుట్ ఈవెంట్‌లో అథ్లెట్ లు తమదైన శైలిలో ప్రతిభ కనబరిచారు.

రసవత్తరంగా బాక్సింగ్ పోటీలు..

ఎస్వీయూలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఇండోర్ హాలులో బాక్సింగ్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. శాప్ ఛైర్మన్ నాయుడు అధ్యక్షతన ప్రారంభించిన బాక్సింగ్ పోటీలను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ గారు, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహ యాదవ్, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు. మెన్ బాక్సింగ్‌లో 42మంది, ఉమెన్ బాక్సింగ్‌లో 39 మంది పాల్గొని పంచ్ లతో విరుచుకుపడ్డారు. అనంతరం వెయిట్ కేటగిరీలో గెలుపొందిన బాక్సర్ లకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఆకట్టుకున్న కబడ్డీ, వాలీబాల్, ఆర్చరీ పోటీలు..

ఎస్వీ క్యాంపస్ స్కూల్ గ్రౌండ్‌లో వాలీబాల్ పోటీలు, ఆర్చరీ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. అలాగే శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో కబడ్డీ పోటీలు ఆద్యంతం అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు రవీంద్రనాథ్, సంతోష్ కుమార్, రజినీ పాల్గొన్నారు.

ఏర్పేడులో కార్మికుల వినతి

'వింగ్ టెక్'పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి: సిఐటియు

ప్రజాశక్తి -ఏర్పేడు

వింగ్ టెక్ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. చైనాకు చెందిన వింగ్ టెక్ యాజమాన్యం ఆరేళ్ల కిందట ప్రభుత్వానికి ఇచ్చిన హామీకి భిన్నంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోగా, ప్రకటించిన పెట్టుబడులు పెట్టకపోగా, పూర్తి స్థాయి రాయితీలు పొంది లాభాలు గడించి తాను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుని ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు, పన్నులు చెల్లించకపోగా, కార్మికులకు ద్రోహం చేసిందని ఆ ప్రకటనలో ఆరోపించారు. ప్రజల సంపదను కొల్లగొట్టి, కార్మికుల శ్రమను దోపిడీ చేసి, ఏకపక్షంగా ఎలాంటి అనుమతులు లేకుండా చట్టపరమైన షరతులు అమలు చేయకుండా సంపదతో తరలిపోవాలని యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం అడ్డుకోవాలనీ.. వింగ్ టెక్ పరిశ్రమను స్వాధీనం చేసుకోవాలని, పరిశ్రమను నడిపించాలని, ఉద్యోగులను వీధులపాలు చేయకుండా వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని పరిశ్రమలోని కార్మికులను, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

ప్రముఖ న్యాయవాది సుమతికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ప్రముఖ న్యాయవాది, సామాజిక ఉద్యమకారిణి పేరాల సుమతి మతి సమాజానికి తీరని లోటని సిపిఎం సీనియర్ నేత కందారపు మురళి వ్యాఖ్యానించారు. పేరాల సుమతి సోమవారంఉదయం హఠాన్మరణానికి గురయ్యారు. రాయల్ నగర్ లోని వారి నివాస గహంలో కందారపు మురళి, వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జునలతో పాటు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సుమతి భర్త పేరాల జయచంద్ర ప్రముఖ న్యాయవాదిగాను, బీఎస్పీ జిల్లా అధ్యక్షులుగాను పనిచేస్తున్నారు. వారి పెద్ద కుమారుడు హైకోర్టు న్యాయవాదిగా, చిన్న కుమారుడు జడ్జిగా విధులు నిర్వహిస్తున్నారు. సుమతి మతి పట్ల పలువురు సంతాపం వెలిబుచ్చారు.

ప్రకృతి వ్యవసాయంపై స్పందన

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజింగ్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రైతుల పండించిన పంటను కూరగాయలు, ఆకుకూరలు స్పందనలో విక్రయించవచ్చునని తెలిపారు.ప్రకృతి వ్యవసాయంలో అధిక సంపాదన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, రజిని, రేవతి, వెంకటాచలం ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1793 రద్దు చేయాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: గిరి బలిజ జీవో నెంబర్ 1793 రద్దు చేయాలని తిరుపతి జిల్లా జిల్లా కలెక్టర్కు బలిజ సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి గోపి రాయల్ సోమవారం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. గోపిరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలోనే దొమ్మరి కులస్తులకు ప్రభుత్వం న్యాయం చేయాలనుకుంటే ప్రత్యేకంగా ఆ కులానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం తిరుపతి జిల్లా బలిజ సేన అధ్యక్షుడు శ్రీరామ్ గోపి రాయల్, రాష్ట్ర కేసీ-ఎస్ రైతు విభాగం ఉపాధ్యక్షుడు జె కృష్ణయ్య, సంఘ నాయకులు రమణ రాయల్, భాస్కర్ రాయల్ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడికి పంపండి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కనమనంబేడు పంచాయతీకి చెందిన ఎస్టీ కాలనీలో సోమవారం విద్యాశాఖ అధికారి మునీ సుబ్రహ్మణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజులు కనమనంబేడు పాఠశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లలకు రవాణాకోసం ఆటో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుపతికి చెందిన రాజేంద్ర రాయల్, పురుషోత్తం నాయుడు, అధికార పార్టీ టిడిపిని వీడి వైసీపీలో చేరారు. తిరుపతి పద్మావతి పురంలోని అన్నమయ్య సమావేశ మందిరంలో టిటిడి మాజీ చైర్మన్, వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డిలు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై పదిహేను నెలలకే ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ వీరి చేరిక వైసీపీలో నూతనోత్సాహాన్ని నింపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లం రవిచంద్ర రెడ్డి, సఫీ అహ్మద్ ఖాదర్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

క్విజ్ విజేతలకు అభినందన

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు జి. వెంకట మురళి, జి.వెంగ మనీర్ తిరుపతి జిల్లా ఆరోగ్య శాఖ, డా. శైలజ, అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ మెడికల్ ఆఫీసర్ (డి. అండ్. హెచ్. ఓ), క్షయ ప్రోగ్రామ్ ఆఫీసర్, కోటి రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎయిడ్స్పై అవగాహన క్విజ్ పోటీలో విజేతలుగా నిలిచి, 26వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకి అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ వి. ప్రసన్న లక్ష్మీ, అధ్యాపకులు, వై. మహేశ్వరయ్య, డా. సి. ఎల్. చెన్నారెడ్డి పాల్గొన్నారు.

కండక్టర్ను విధుల్లో తీసుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట సోమవారం ఏ.పి.పి.టి.డి నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు జోనల్ చీఫ్ అడ్వైజర్ ఎస్.కె.ఎం అహ్మద్ మాట్లాడుతూ, చిన్న పొరపాటుకి కండక్టర్ శ్రావణ్ కుమార్ను సస్పెండ్ చేయడం తగదని, 1/2019 సర్క్యులర్ వెంటనే అమలు చేయాలని, శ్రావణ్ కుమార్ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కిలోమీటర్లు పెంచే విధానాన్ని మానుకోవాలని కోరారు. అలాకాని పక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. సెక్రెటరీ జిఎస్ వాసులు, రీజనల్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, రీజినల్ అసిస్టెంట్ సెక్రెటరీ శ్రీకళ, నాయకులు మస్తాన్ మల్లికార్జున రాము ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాది చేతల ప్రభుత్వం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని టీడీపీ యువనాయ కుడు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం 22వ వార్డు పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఆయన స్మార్ట్రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలన్నింటిని కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా నెరవేరుస్తోందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డీఎస్సీ, రైతులకు పెట్టుబడి సాయం తదితర వాటిని అందజేసిందన్నారు. ఇక స్మార్ట్ రేషన్కార్డును గుర్తింపుకార్డుగా కూడా ఉపయోగించు కోవచ్చన్నారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు వినయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత శాంతా రామ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జనం మెచ్చిన నేత మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ శాంతారామ్ జె పవార్ అని పలువురు వక్తలు కొనియాడారు. పట్టణంలోని ది స్కూల్ ఆవరణలో శాంతా రామ్ రావు కాంస్య విగ్రహం వద్ద ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలకు శాంతారాం పవార్ చేసిన సేవలను సందర్భంగా గుర్తు చేసుకున్నారు. శాంతారామ్ పవార్ కుమార్తె డాక్టర్ అర్చన, పీవీఆర్ గ్రూపు డైరెక్టర్లు జనార్దన్ రావు జె. పవార్, ముకుంద రావు జె.పవార్, దయా రామ్ ఎం. పవార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తక్కువ వడ్డీకే రుణం

ప్రజాశక్తి - ఏర్పేడు: రైతులకు తక్కువ వడ్డీకే రుణ సదుపాయం కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాపానాయుడుపేట బ్రాంచ్ చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ వాసవి కోరారు. ఖాతాదారులకు, వినియోగదారులకు అందిస్తున్న వివిధ రకాల సేవలను ఆమె తెలియచేశారు. ఎండి పుత్తూరు గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఖాతాదారుల సమావేశంలో సర్పంచ్ మోహన్ ప్రియ పాల్గొని నూతన మహిళా సంఘాల ఖాతాలను సహకార బ్యాంకులో ఏర్పాటు చేసుకోమని సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ స్వాతి, నాగరాజు పాల్గొన్నారు.

వెలుగు సంఘాల వార్షిక సమావేశాలు: ఎండి పుత్తూరు గ్రామ పరిధిలో పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘాల వారి ఆధ్వర్యంలో వార్షిక మహాసభ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించారు. సిసి మాట్లాడుతూ గ్రామంలో సంఘాల వివరాలను, పొందిన రుణాల వివరాలను వివరించి, సంఘాలు రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన ప్రియ, పంచాయతీ కార్యదర్శి రూసీ, హైమావతి సంఘమిత్ర, వివో అమ్ములు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

వీధి దీపాల ఏర్పాటు

ప్రజాశక్తి -ఏర్పేడు: మండల పరిధిలోని, ఎర్రమంద పాయాలతి, జగన్నాథ కాలనీ వాసులు సిపిఐ ఆధ్వర్యంలో చేసిన పోరాటానికి, స్పందించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కాలనీలో సోమవారం వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పేడు సిపిఐ మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్ కాలనీవాసులు అభినందనలు తెలిపారు.

ఇంటి స్థలం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు డివిజన్, చెన్నూరుకు చెందిన గుర్రాల సుమిత్రమ్మ ఇంటి స్థలంలో హద్దు రాళ్ళను తొలగించి, ఆమెపై దౌర్జన్యం చేసి ఇల్లు నిర్మాణాన్ని గుర్రాల చంద్ర శేఖర్ అడ్డుకుంటున్నాడని, అధికారులు చర్యలు తీసికొని ఆమెకు రక్షణ కల్పించి, ఆమె స్థలాన్ని కాపాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయమై సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేసి, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు డి.పి పోలయ్య మాట్లాడుతూ వృద్ధురాలు, పక్షవాతంతో బాధపడుతున్న గుర్రాల సుమిత్రమ్మకు ఉన్న స్థలం విషయంలో దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమెకు 40 అంకణాల స్థలం గ్రామ నత్తంగా పొంది ఉందని తెలిపారు. గుర్రాల చంద్ర శేఖర్ పై చర్యలు తీసుకోవాలని ఆమె రెవెన్యు అధికారులకు, పోలీసులకు విన్నవించుకున్నా న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. అధికారులు స్పందించి గుర్రాల సుమిత్రమ్మ స్థలంలో హద్దు రాళ్ళను తొలగించి, ఆమె పై దౌర్జన్యం చేసి ఆమె స్థలములోనికి ఆమెను వెళ్ళనివ్వకుండా, ఆమె స్థలాన్ని ఆక్రమణ చేయబోయిన గుర్రాల చంద్ర శేఖర్ పై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలనీ, ఆమెకు రక్షణ కల్పించి, ఆమె స్థలానికి యాజమాన్య కల్పించి ఆమెకు ఇళ్ళు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు నవకోటి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు మమత, పాస్టర్ సుధాకర్ రావు, గుర్రాల హరిబాబు, గుర్రాల ఆశీర్వాదం, డి.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దళితుడికి భూమి ఇవ్వాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: సోమవారం వెంకటగిరి ఎంపీడీవో కార్యాలయం వద్ద దళిత గిరిజన బహుజన వామపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వెంకటగిరి ఎంపీడీవో కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి, బి ఎస్ 4-జిల్లా అధ్యక్షులు డి రామకృష్ణ, సిపిఎం వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ వడ్డిపల్లి చెంగయ్య, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు పల్లిపాటి రవి, హ్యూమన్ రైట్స్ తిరుపతి జిల్లా జనరల్ సెక్రెటరీ నారి సురేష్, దళిత నేత, ఉదయ భాస్కర్లు మాట్లాడుతూ పోలేరమ్మ జాతరలో దళితుడు చెంచు కుమార్ పై దాడి జరిగిందని, దళిత సంఘాలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేయగా ఎమ్మెల్యే, అధికారులు మూడు నెలల్లోపు రెండెకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ ఇంతవరకు అముల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడికి న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కళాకారుడు చెంచు కృష్ణయ్య, దళిత బహుజన ఐక్యవేదిక నాయకులు తుపాకుల సీనయ్య, ఏడిపిఎస్ నాయకులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినిల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : జానపద విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని యస్వీయు డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ వారు ఆగస్టు 22వ తేదీన జానపద కళారూపాల ప్రదర్శనను నిర్వహించారు. అందులో శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినిలు ఎం.ఎల్.ఎన్ భవ్యశ్రీ, దీపికా రాజ్, మానస గీత, నవిత, ఉదయశ్రీ, యశస్విని, తేజస్విని, కె జ్యోత్స్న, లక్ష్మీప్రసన్న, వైష్ణవి, సమీర, దుర్గాదేవి, ఎంఎస్ వసుంధర మొదలైన వారు జానపద ఆర్కెస్ట్రా, జానపద కథలు వంటి విభాగాల్లో పాల్గొని ప్రతిభను కనబరిచి ప్రశంశ పత్రాలను, మెమొంటోలను బహుమతిగా పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. టి నారాయణమ్మ విద్యార్థినులను, వారికి ప్రోత్సాహానందించిన డా. పత్తిపాటి వివేక్ చౌదరి, కల్చరల్ కోఆర్డినేటర్, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారిని, కళాశా లలోని కల్చరల్ విభాగపు సభ్యులు శ్రీమతి నాగ పద్మ, శ్రీమతి జ్ఞాన ప్రసూన, డా. పద్మిని, డా లక్ష్మీ సంధ్య, డా. యామిని, డా. పద్మజ మొదలైన వారిని అభినందించారు. ఈ కార్యక్ర మంలో జి భద్రమణి,ఎ విద్యుల్లత, జి సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు 41 వినతులు

తిరుపతి టౌన్ : తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 41 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 9 మంది తమ సమస్యలు తెలుపగా, 34 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు రవి, ఏసిపి మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

వాకాడు ఏఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో భాగంగా వాకాడు బ్యారేజ్ నుండి ప్రమాణ స్వీకరణ సభా ప్రాంగణం వరకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలు, నాయకులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. మండలంలోని ఏఎంసీ కార్యాలయ ఆవరణంలో సోమవారం మర్రి ప్రమీల ఏఎంసీ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎఎంసి ఉపాధ్యక్షుడిగా దువ్వూరు మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. మర్రి ప్రమీల మాట్లాడుతూ రైతులకు పంట గిట్టుబాటు ధర వచ్చేలా ప్రయత్నం చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలలో రాయితీలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, జలీల్ అహ్మద్, దారా సురేష్, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు రౌతు శివకుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెక్టార్ సమావేశం

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట, సిఐటియు కార్యాలయంలో సోమవారం అంగన్వాడి కమిటీల సెక్టర్ సమావేశం నిర్వహించారు ఏర్పేడు, రేణిగుంటకు సంబంధించి ప్రతినెలా ఈ సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశలో జిల్లా సిఐటియు నాయకులు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. రెండు మండలాలకు సంబంధించి సెక్టార్ నాయకులు కూడా పాల్గొన్నారు ఈ సమావేశంలో ఆలిండియా అంగన్వాడీల ముఖ్య సభల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి హరినాథ్ అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు కార్యదర్శులు ధనమ్మ, భాగ్య ,పాండురంగమ్మ, గీత, లీలా, విజయలక్ష్మి, పార్వతిలు పాల్గొన్నారు.

శ్రీవారి సుప్రభాత సేవలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ప్రజాశక్తి -తిరుమల: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సోమవారం వేకువజామున తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సుప్రభాత సేవలో ఆయన పాల్గొన్నారు. టిటిడి ప్రత్యేకంగా దర్శన ఏర్పాట్లు చేసింది. దర్శనం ముగిసిన తరువాత రంగనాయకుల మండపంలో పండితులు కిషన్ రెడ్డికి వేదాశీర్వచనం చేశారు. మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి, దేశమంతటా సమద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భారత సైన్యం మరింత బలపడాలని, దేశ భద్రత శక్తివంతంగా ఉండాలని శ్రీ వేంకటేశ్వరుని ప్రార్థించినట్లు వెల్లడించారు.

శివయ్య సేవలో ఎంపీ కృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సోమవారం కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి ఆలయ ఏఈఓ మోహన్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. రాహు-కేతు సర్ప దోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తదనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలకగా, ఏఈవో మోహన్ ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు.

రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలలో చేపట్టి భూ రీ సర్వే ముందుగా రైతులకు సమాచారం అందించి సర్వే వేగవంతం చేయాలని తహశీల్దార్ శ్రీదేవి రెవిన్యూ సిబ్బందిని కోరారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆమె అధికారులతో సమావేశం నిర్వహించి, భూ సర్వేలో గ్రామాలలో ఎలాంటి భూ వివాదాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: సిఐటియు వెంకటగిరి మండల కమిటీ సమావేశం సోమవారం సిఐటియు ఆఫీసు వద్ద జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు తిరుపతి జిల్లా నాయకులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటగిరి మండల మహాసభలు సెప్టెంబర్ మూడో తేదీ జరపాలని కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతున్నామని తెలిపారు. మహాసభలు జయప్రదం కావడానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. వింగ్ టెక్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుల వడ్డీపల్లి చెంగయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కవిత సిఐటియు నాయకులు పెంచలయ్య సుబ్రహ్మణ్యం సుబ్బరామయ్య మమత ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మురికి నీటి నుండి విముక్తి కలిగించండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పడమర గూడూరు, జక్కా వెంకయ్య శ్రామిక నగర్లో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు 52 కుటుంబాల ప్రజలు అక్కడ నివసిస్తున్నామని, వారు వాడుతున్న నీరు బయటకు పోనీకుండా ఎస్వీఆర్స్ అండ్ సైన్స్ కాలేజి యాజమాన్యం అడ్డుగా గోడ నిర్మించిందని తెలిపారు. దీంతో నీరు నిలబడిపోయి మురుగు చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కాలేజీ ప్రాంగణంలో వారికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకోకుండా తమ నివాసాల మధ్య ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ వైర్లతో ప్రమాదం పొంచి ఉందని, వృద్ధులు, చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకి కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్, సిఐటియు గూడూరు పట్టణం ప్రధాన కార్యదర్శి బి.వి రమణయ్య, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, ఆటో సంఘం నాయకులు వి.భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడాలి : సిపిఎం

ప్రజాశక్తి - సత్యవేడు: రేషన్ కార్డులలో పేర్లను తొలగించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడాలని సత్యవేడు మండల ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ పుదుకుప్పం గ్రామస్తుల తరపున అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మెలుగు రమేష్ మాట్లాడుతూ పుదుకుప్పంలో కాపురం ఉంటున్న వారి కుమార్తెలను తమిళనాడులోని పలు గ్రామాలలో ఇచ్చి వివాహం చేసి ఉన్నారు. ఈ నేపథ్యంలో వారు తమిళనాడు రాష్ట్రంలో రేషన్ కార్డ్ పొందుటకు ఆంధ్ర రాష్ట్రం పుదుకుప్పంలో ఉన్న తమ తల్లిదండ్రుల రేషన్ కార్డులలో పేర్లను తొలగించిన ధ్రువ పత్రాలు కావలసి ఉన్నది. సదరు ధృవపత్రములు కూడా రెవెన్యూ కార్యాలయం నుండి పొంది ఉన్నారు. ధ్రువపత్రములు జారీ చేసినప్పటికీ ఆన్లైన్ కీ రిజిస్టర్లో వారి కుమార్తెల పేర్లను తొలగించకపోవడంతో తమిళనాడులో వారికి రేషన్ కార్డులు పొందలేక పోయారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇలాంటివి ఇంకా ఉన్నాయని, వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలని తహశీల్దారుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాధితుల లతా, జమున, కోర్మోడి శ్రీనివాసులు, షీలా, నిషా, సుస్మిత, సుమిత్ర, సిపిఎం కార్యకర్తలు మురళి మునస్వామి పీఎం తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల రూపాయలు ఫీజు బకాయిలు చెల్లించి, చదువులు సజావుగా సాగేలా చూడాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు, కార్యదర్శి అక్బర్, రవి డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు రాక ఒత్తిడితో చదువులు కొనసాగించడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరీక్షలు సైతం ఫీజులు చెల్లిస్తేనే రాయాల్సి ఉంటుందన్నారు. అసౌకర్యాల మధ్య హాస్టళ్లు నడుస్తున్నాయని, సొంత భవనాలు లేక ప్రైవేట్ వాటిలో నడుపుతున్నారన్నారు. ధరలు మండిపోతున్న నేపథ్యంలో కడుపునిండాపౌష్టికాహారం హాస్టల్ పిల్లలకు అందడం లేదన్నారు. నేటి ధరలకు అనుగుణంగా 3వేల రూపాయల మెస్ బిల్లులు పెంచాలన్నారు. సూళ్లూరుపేట, నాయుడుపేట, తిరుపతి సిటీలో విద్యార్థులకు అనుగుణంగా మరిన్ని హాస్టళ్లు ఏర్పాటు చేయి చదువుకునేందుకు అవకాశాలు కల్పించాలన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అశోక్, వినోద్, నగర కార్యదర్శి తేజ, జిల్లా నాయకులు రవీంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో సివిఐఆర్ ఎంఎస్ అమలు: ఎస్పీ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి పోలీసులు నగరంలో ప్రజల భద్రత, నేర నిరోధక చర్యలను మరింత బలోపేతం చేయడానికి సిటీ విజిటర్ ఇన్ఫర్మేషన్ అండ్ రికార్డు మేనేజ్మెంట్ సిస్టం (సివిఐఆర్ ఎంఎస్) ను అమలు చేయబోతున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సివిఐఆర్ ఎంఎస్ వ్యవస్థ ద్వారా హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌసులు, పీజీలు తదితర ప్రదేశాలలో వచ్చే సందర్శకుల వివరాలు ఆధార్/ఐడి ప్రూఫ్తో నమోదు చేయబడతాయి. ఆ వివరాలు పోలీస్ రికార్డులతో అనుసంధానం చేయబడతాయి. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు వస్తే వెంటనే అలర్ట్ వచ్చే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. తిరుపతి నగరంలో భద్రతపై ప్రత్యేక దష్టి పెట్టామని, ఇప్పటివరకు 644 హోటల్స్, హోమ్ స్టేలలో ఈ సిస్టమును ప్రవేశపెట్టాం అన్నారు. ఇలాంటి సిస్టం ఉండడం వల్ల కొన్ని సందర్భాల్లో కేసులను డిటెక్ట్ చేయుటకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. తిరుపతిలో పూర్తయిన తర్వాత శ్రీకాళహస్తిలోనూ ఈ విధానాన్ని అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి వెంకట్రావు, సిఐలు సాధిక్ అలీ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డిని బదిలీ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చరణ్ తేజ్ రెడ్డి గత రెండు సంవత్సరాల నుంచి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన మాతృ సంస్థ స్టేట్ ఆడిటింగ్ డిపార్ట్మెంట్కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్గా పనిచేస్తున్న అమరయ్యను ఇన్చార్జ్ అడిషనల్ కమిషనర్గా నియమించారు.

లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీంపై అవగాహన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్కు లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీం పై సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిదిలుగా, తుడా వైస్ చైర్మన్ శుభం బాన్సల్, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లేఅవుట్ రెగ్యులైజేషన్ పథకం లక్ష్యాలు, నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియ, మరియు టెక్నికల్ పర్సన్స్ పాత్ర పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో భాగస్వాములవ్వాలన్నారు. అనధికార లేఔట్స్, అక్రమ ఫ్లాట్స్ రెగ్యులైజేషన్ కోసం ప్రభుత్వం మూడు నెలలు గడువు ఇచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ, "పట్టణాభివృద్ధిలో టెక్నికల్ పర్సన్స్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలలో అక్రమ లేఔట్స్ అధికమవుతున్నాయని వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి తుడా అప్రూవల్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, తుడా అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఎరువుల దుకాణాల్లో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు సామూహిక తనిఖీలు నిర్వహించారు. స్టాకు రికార్డులను పరిశీలించారు. ఎరువులు విక్రయించినప్పుడు రైతులకు రసీదులపై ఆరా తీశారు. ఎరువులను అదనంగా నిర్వహించినా, పక్కదారి పట్టించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి వ్యవసాయ అధికారి రమేష్ బాబు, డీఎస్పి నరసింహమూర్తి హెచ్చరించారు. వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: అటవీ శాఖ అధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఉస్తికాయలపెంట రోడ్డు మార్గంలో ఎర్రచందనం అక్రమంగా తమిళనాడు తరలిస్తున్నారని ఎఫ్ఆర్ఓ తన సిబ్బందితో కలిసి అప్రమత్తమయ్యారు. ప్రసాద్ నగర్ రోడ్డు మార్గంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఓ కారు ఎలమంద రోడ్డు వైపు వేగంగా దూసుకెళ్లింది. అటవీ సిబ్బంది అప్రమత్తమై వెంబడించగా కారును వదిలేసి ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. కారులో పరిశీలించగా ఏడు ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు పేర్కొన్నారు. వీటి బరువు 160 కేజీలు ఉండగా, విలువ రూ.8 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం ముమ్మురంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ఆర్ఓ, వెంకటరమణ, ఎఫ్ఎస్ఓ, మునిస్వామి నాయక్, ఎఫ్బిఓలు, లక్ష్మీ ప్రసాద్, సదాశివయ్య, రాజేష్ కుమార్,డ్రైవర్ శంకర్ మరియు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 14 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.1,40,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన 14 మందిని అదుపులోకి తీసుకొని నాలుగవ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచామన్నారు. న్యాయమూర్తి గ్రంది శ్రీనివాస్ జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని, ఇందులో ఇద్దరు ఆటో డ్రైవర్లకు రెండు రోజులు, ఒకరికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించారని వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసుల పనితీరును ఎస్పీ అభినందించారు.

పోలీసులపై హోటల్ సిబ్బంది దాడి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తాము ఆర్డర్ ఇచ్చిన ఆహారం కాకుండా మరొక దానిని ఇచ్చినందుకు ప్రశ్నించిన పోలీసులపై ఓ హోటల్ నిర్వాహకులు దాడి చేసి గాయపరచిన ఘటన సోమవారం వెలుగు చూసింది. ఈస్ట్ పోలీసుల కథనం మేరకు అన్నమయ్య సర్కిల్ సమీపంలోని 5 స్టార్ చికెన్ హోటల్కు స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ రామ్మోహన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం రాత్రి వెళ్లారు. తాము ఇచ్చిన ఆర్డర్ ఒకటైతే సర్వర్ మరొక్క ఆర్డర్ తెచ్చి ఇచ్చాడు. ఇదేమిటని ప్రశ్నించిన ఏఎస్ఐ కుటుంబంపై హోటల్ నిర్వాహకులు, సిబ్బంది దుర్భాషలాడి, దాడి చేశారు. ఏఎస్ఐ ద్వారా విషయం తెలుసుకున్న ఈస్ట్ ఎస్ఐ గిరిబాబు, సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. హోటల్ నిర్వాహకుల తీరును ప్రశ్నించారు. దీంతో కోపోద్రిక్తులైన హోటల్ సిబ్బంది ఎస్ఐ, సిబ్బందిపై కూడా దాడికి చేశారు. బాధితుడు రామ్మోహన్ ఫిర్యాదుతో లక్ష్మీ, కిషోర్, మనోజ్, చైతన్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతు పొలంలో షెడ్డు దగ్ధం

ప్రజాశక్తి -ఏర్పేడు: ఓ రైతు పొలంలోని షెడ్డును గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన ఏర్పేడు మండలం, ముసలిపేడులో చోటుచేసుకుంది. రైతు శాఖ మూరి రమేష్ నాయుడు తెలిపిన వివరాల మేరకు, శ్రీకాళహస్తి పాపానాయుడుపేట ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన 193/2 సర్వే నంబర్లో తన పొలంలోని వ్యవసాయ అవసరాల నిమిత్తం 2లక్షల వ్యయంతో షెడ్డును నిర్మించినట్లు తెలిపారు. ఈ షెడ్డులో 10 బస్తాలు వడ్లు, పవర్ టిల్లర్, 100పట్టలు, 8 నీళ్ల డ్రమ్ములు, 3 పవర్ స్ప్రేర్స్, 24 బుట్ట గిన్నెలు, ఇతర వ్యవసాయ పనిముట్లు మొత్తం విలువ సుమారు రూ. 2 లక్షలు ఉంటుందన్నారు. సోమవారం ఉదయం గ్రామస్థుల సమాచారంతో పొలం దగ్గరకు వెళ్లి చూడగా షెడ్డు తగలబడిపోవడంతో శ్రీకాళహస్తి ఫైర్ స్టేషన్ కి ఫిర్యాదు చేయగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పడం జరిగిందని, షెడ్డు, షెడ్డులో ఉన్న మొత్తం వస్తువులు కాలి బూడిద అయ్యాయన్నారు. ఏర్పేడు సిఐ శ్రీకాంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఏటీఎం కార్డుతో చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు ఎస్బిఐ ఏటీఎంలో కన్నవరం గ్రామానికి చెందిన రవి ఏటీఎం కార్డును గుర్తుతెలియని వ్యక్తిని ఏమార్చి 40 వేల రూపాయలు అకౌంట్ నుండి చోరీ చేశారు. ఎస్సై రామస్వామి తెలిపన వివరాల మేరకు కన్నవరం గ్రామానికి చెందిన రవి సత్యవేడు పట్టణ కేంద్రంలోని ఎస్బిఐ ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేయడానికి వెళ్ళాడు. విత్ డ్రా చేయడానికి తన వెనుక నున్న వ్యక్తిని సహాయం కోరగా అతను రూ.40 వేలు తీసి రవి చేతికిచ్చి తన ఏటీఎంకు బదులుగా డమ్మి ఏటీఎంను ఇచ్చి వెళ్లగా దానిని గమనించకుండా జేబులో పెట్టుకున్నాడు. ఇది జరిగిన రెండు రోజుల తర్వాత తన అకౌంట్ లో 40000 చేసినట్లుగా రవి ఫోన్ కు మెసేజ్ వచ్చింది. ఆ మేరకు రవి ఈనెల 18వ తారీఖున సత్యవేడు పోలీసులను ఆశ్రయించి ఏటీఎంలో సహాయం చేసిన వ్యక్తి మోసం చేశాడంటూ ఫిర్యాదు చేశాడు. రవి ఫిర్యాదు మేరకు డిఎస్పి రవికుమార్ సూచనలతో సీఐ మురళి నాయుడు పోలీసులను మూడు బృందాలుగా ఏర్పాటు చేసి బాధితుని సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడు ఈ.ముని సుబ్రహ్మణ్యం(40) రవి ఏటీఎంతో చిత్తూరు ప్రాంతానికి వెళ్లి అక్కడ 40 వేలు ఏటీఎం ద్వారా నగదు డ్రా చేశారు. ఆ ఫోన్ మెసేజ్ ను ఆధారం చేసుకుని ఏటీఎంలోని సీసీ ఫుటేజ్ల ఆధారంగా నిందితుడు ముని సుబ్రహ్మణ్యంను ఏర్పేడు మండలం, కందాడ గ్రామానికి చెందిన వాడుగా గుర్తించారు. నిందితుడిని వద్దనుండి 40 వేలు నగదును రికవరీ చేశారు. నిందితునిపై గాజులమడ్యం, శ్రీకాళహస్తి, వడమాలపేట పోలీస్ స్టేషన్లలో ఇదివరకే ఇలాంటి నేరాలపై కేసు నమోదు అయినట్లు గుర్తించారు. ఏటీఎంలలో ఇలాంటి గుర్తుతెలియని వ్యక్తులను నమ్మొద్దని అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు.ఈ కేసు ఛేదించిన వారిలో లో ఏఎస్ఐ చంద్రశేఖర్ నాయుడు, పోలీస్ కానిస్టేబుల్ ప్రతాప్, హరి, హనుమంతయ్య తదితరులున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

రేవంత్ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు) ఇంజనీరింగ్ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన సోమవారం మండలంలోని కురవకనేరి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కోగిల సుబ్బయ్య, సునీత దంపతుల పెద్ద కుమారుడు రేవంత్ (18) పుత్తూరు సమీపంలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేవంత్ ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చేతికందొచ్చిన కొడుకు అకస్మాత్తుగా తనువు చాలించడంతో గుండెలవిసేలా రోదిస్తున్న దంపతులను చూసి గ్రామస్థులు సైతం కంటతడి పెట్టారు. రేవంత్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

టెండరు నోటీసు

THE INSTITUTE OF COST ACCOUNTANTS OF INDIA
(Statutory Body under an Act of Parliament)
Tirupati Chapter, Plot No 50, CMA Bhawan, 1st Floor,
New Balaji Colony, Behind Nilgiris super market,
MR Palli. Tirupati. Cell:9032517501

తిరుపతి చాప్టర్ ఆఫ్ ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ICMAI) అర్హత కలిగిన సరఫరాదారుల నుండి క్రింది అంశాల కొరకు మూసివేసిన ప్రతిపాదనలను ఆహ్వానిస్తుంది:
కాలేజీ బ్యాగులు - 500
ఆసక్తి కలిగిన బిడ్డర్లు టెండర్ పత్రాన్ని క్రింది లింకులు నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు:https://eicmai.in/chapteradmin/Chapter-Website/Default.aspx and https://icmaitpt.com/
టెండర్ ముగింపు తేదీ: 02 సెప్టెంబర్ 2025, సాయంత్రం 05:00 గంటలు సమర్పించబడే కోట్ చైర్మన్కు ఉద్దేశించబడాలి వరియు ఇన్స్టిట్యూట్ ఫస్ట్ ఫ్లోర్లో లభ్యమయ్యే టెండర్ బాక్స్లో సమర్పించాలి.
చైర్మన్,ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా - తిరుపతి చాప్టర్CMA భవన్, 1వ అంతస్తు, న్యూ బాలాజీ కాలనీ,ప్లాట్ 50, నిల్గిరిస్ సూపర్ స్టోర్ వెనుక,ఎం.ఆర్.పల్లి, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ 517501. బిడ్డర్లు టెండర్ పత్రంలో పేర్కొన్న మార్గదర్శకాలకు అనుగుణంగా వారి ప్రతిపాదనలు సమర్పించాలి. గడువు ముగిసిన తరువాత సమర్పించిన బిడ్లు పరిగణించబడవు.

సెక్రటరీ, ICMAI
తిరుపతి చాప్టర్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

45 వ వార్షికోత్సవ

ప్రత్యేక సంచిక

ఎడివిటి ఫీచర్ - తిరుపతి

24 పేజీలు

మంగళవారం, ఆగస్టు 26 - 2025

ప్రజాశక్తి 45వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు

నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు

VEDIC
VIDYAN SCHOOL
EMPOWERING YOUNG MINDS FOR TOMORROW
(Recognised by the Government of A.P.)
Playgroup up to VII Grade
AC Campus

Why choose us ?
* High Standards Curriculum
* Integration of Technology
* Improve Grades, Fun Activities
* CC tv Camera For Security Purpose
* Creative Learning Environment
* Qualified, Dedicated and Experienced Teachers

9908313329,9908153329
Gollavanigunta,Near Cotton Mill,Renigunta Road,Tirupati-517502



NO BAG STRESS
SCHOOL BUS AVAILABLE

ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలిచి నేడు
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ
బోధన, బోధనేతర సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు,
పరిశోధకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

ఆచార్య ఎస్. విజయ భాస్కర్ రావు, Professor
Ex-Dean, Research & Development Department of Physics
Ex- Vice - Chancellor
Vikrama Simhapuri University, Nellore.

ఆటుపోట్లు ఎదురైనా..

ఆత్మవిశ్వాసంతో ముందడుగు

- ప్రతి అక్షరం 'నిస్సహాయుల' పక్షం
- ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక

తెలుగు నేలపై చైతన్య కిరణం ప్రజాశక్తి... 'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'గా సాగుతూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి అసలుసిసలైన ప్రతీక.. ఇది అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చి చెండాడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజ మెత్తుతుంది. నిస్సహాయుల తరుపున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పుకు విశేష కృషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రిక. ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండాదండ. అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతోంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. కరోనా సమయంలో కొంత వెనుక పట్టు పట్టినా మళ్లీ 'తగ్గేదేలే' అంటూ ముందుకు సాగుతోంది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. అంచెలంచెలుగా ఎదుగుతూ 45వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం.

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

1980 సంవత్సరపు ఆఖరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉధ్రూతలూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న 'ప్రజాశక్తి' ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరో వైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమ బెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటి వరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది. ఆ ప్రకారం 1981, ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు–దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీలవాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్.నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనదిగా పరిగణిస్తారో వివరించారు. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు. ఉద్యమ శ్రేయోభిలాషి కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి.రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు. ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనేే వాదన బలపడింది. ఆ తరువాత క్రమక్రమంగా 'ప్రజాపత్రిక'గా రూపుదిద్దుకుంటూ అన్ని రకాల వార్తలకూ చోటు కల్పిస్తూ 'పేదల' గొంతుకగా ఇప్పటికీ అంచెలంచెలుగా అభివృద్ధి బాటలో పయనిస్తోంది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలి పోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్య భాగస్వామి అయింది. ప్రజాస్వామ్య ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమైన రోజునే ప్రత్యేక సంచిక విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పటి నుంచి నెలరోజుల పాటు మోటూరు హనుమంతరావు.. ప్రతిరోజూ ఇదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికితోడు కదం తొక్కించే శీర్షికలు, నాడెండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలుబొమ్మలు'' అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ నెల రోజులూ ప్రజాశక్తి.. ప్రజాస్వామ్య ఉద్యమానికి వాహనంల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్ఠించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. అలాగే ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీ పడి విడుదల చేయడానికి కృషి జరగడంతో పత్రికను సీరియస్‌గా తీసుకోవడం పెరిగింది. వివిధ ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో కవరేజ్ కూడా మెరుగైంది. ఆ రోజులలో సత్తెనపల్లి సమీపంలోని కోళ్లూరు దగ్గర ఒక పెద్ద పడవ ప్రమాదం జరిగిన వార్తను ప్రజాశక్తి ఒక్కటే ఇవ్వడం పత్రికా రంగంలో సంచలనమైంది.

విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న సుందరయ్య, వేదికపై నంబూద్రిపాద్, మోటూరు హనుమంతరావు (ఫైల్ ఫొటో)

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ఉండటం వంటి అంశాలపై ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు హనుమంతరావు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో ధీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి వంద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫొటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పనిచేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంతో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్సు కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి సాయంత్రం మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1990 ప్రజాశక్తికి మరోమలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది. 1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ ఆధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్నంలో మూడో ఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

కొత్త పుంతలు

2000లో నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో ప్రజాశక్తి పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుడలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం, అనంతపురం ఎడిషన్లు వచ్చాయి. 2004 నుంచి జిల్లా టాబ్లాయిడ్స్ మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, పునాది, మారిన దృక్పథం ఇవన్నీ ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి.

కర్నాటక, తమిళనాడు సరిహద్దుల నుంచి మన జిల్లాల్లోకి...

ఏనుగులు రానున్నాయ్..!

రాబోయే రోజుల్లో భారీగా పెరగనున్న సంఖ్య

త్వరలో ప్రాజెక్టు ఎలిఫెంట్ ద్వారా కేంద్రం పర్యవేక్షణ

సరిహద్దు గ్రామాల్లో ఎలిఫెంట్లతో కల్టివేషన్ కష్టమే..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శేషాచలం అడవులకు బయట ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఏనుగుల గుంపులు రాబోయే కాలంలో వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే శేషాచలం అటవీ సరిహద్దు గ్రామాల పంటలపై ఏనుగుల దాడులతో పాటుగా మానవ ప్రాణ నష్టం కూడా జరుగుతోంది. ఈ క్రమంలో ఏనుగుల గుంపులను దారి మళ్లించడానికి అటవీశాఖ చేస్తున్న ప్రయత్నాలు కొద్దిపాటిగా సఫలీకతం అవుతున్నాయనే చెప్పాలి. కానీ రాబోయే రోజుల్లో ఏనుగుల సంతతి విపరీతంగా పెరిగి ఆహార అన్వేషణలో భాగంగా అటవీ సరిహద్దు గ్రామాల ప్రాంతాలలో ఎక్కువగా సంచరించే అవకాశం లేకపోలేదని అధికారుల అంచనాలను బట్టి తెలుస్తోంది. ఏనుగుల మేదస్సు మానవ మేదస్సు కంటే గణనీయమైనదని, ఒక్కసారి ఓ దారిలో వెళ్లి ఆహారం తీసుకుని వెనుతిరిగితే జీవితాంతం ఆ ఒక్క మార్గాన్ని, ఆహారం తిన్న ప్రాంతాన్ని సునాయాసంగా గుర్తు పెట్టుకోగలవని అధికారులు చెబుతున్నారు. పంట పొలాల వైపు వచ్చే ఏనుగుల గుంపులను, ఒంటరి ఏనుగును రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే అవి తిరగబడి ఆస్తి నష్టం తో పాటుగా ప్రాణ నష్టం కలిగిస్తాయని, కావున ప్రజలు ఎవ్వరూ ఇటువంటి చర్యలకు దిగొద్దని ఇప్పటికే అధికారులు చెబుతున్నారు.

ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్ సేవలు.....

శేషాచలం అటవీ పరిధిలోని అటవీ సరిహద్దు గ్రామాలలో ఇటీవల ఏనుగులు దాడులు చేస్తూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని కల్పిస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసింది. అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనలతో ఏనుగుల జాడలను ఈ ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్ లోని ఎలిఫెంట్ ట్రాకర్స్ ఎప్పటికప్పుడు వాటి గమనాన్ని గమనిస్తూ సమీపంలోని సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ఆ సమాచారం చేరవేసి ప్రాణ నష్టం జరగకుండా నివారించడానికి కషి చేస్తున్నారు. ఇందుకోసం సమీప గ్రామాల్లోని ప్రజలకు వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నారు.

రీజినల్ యాక్షన్ ప్లాన్..

ఏనుగుల నుండి మానవులకు, మానవుల నుండి ఏనుగులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కేరళ రాష్ట్రంలో ఎటువంటి పద్ధతులనైతే అనుసరిస్తున్నారో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రాంతంలో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇటువంటి తరహా మేనేజ్మెంట్ ను నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఇటీవల ఒక బందం శేషాచలం అటవీ ప్రాంతంలో ఏనుగులు సంచరించే ప్రదేశాలను తిరిగి చూసి ఓ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలలో అమలు చేస్తున్న ప్రాజెక్టు ఎలిఫెంట్ లో భాగంగా ఏనుగుల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వమే విధులను సమకూర్చే పరిస్థితులు రానున్నాయి. మన పరిధి నుండి అధికారుల లెక్కల ప్రకారం ఏడాదికి 11 కోట్ల రూపాయలను ఇచ్చే విధంగా ప్రతిపాదనలు తయారు చేసి పంపారు. నివేదిక ఆధారంగా వాస్తవ పరిస్థితులకు కేంద్ర ప్రభుత్వం ఏ మేరకు నిధులు మంజూరు చేస్తుందో వేచి చూడాలి. ఇప్పటికే క్రాప్ రిలీఫ్ ఫండ్ ద్వారా లక్షల రూపాయలు రైతులకు ఇవ్వడం జరిగిందని అధికారులు చెబుతున్నారు.

అప్రమత్తతలో నూతన ఆర్టిజిఎస్ టెక్నాలజీ.....

రాబోయే కాలంలో ఏనుగుల సంతతి పెరుగుతుందనే సమాచారంతో ఏనుగుల వలన

శేషాచలం అడవులలోని ఎర్రగుట్ట ప్రాంతంలో కొలనులో జలకాలాడుతున్న ఏనుగుల గుంపు

మనుషులకు ఎటువంటి హాని కలగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న ప్రశ్న నేపథ్యంలో నూతన టెక్నాలజీని ప్రయోగాత్మకంగా అటవీశాఖ అధికారులు వినియోగించనున్నారు. ఆర్టిజిఎస్ టెక్నాలజీ ద్వారా శేషాచలం అటవీ సరిహద్దు ప్రాంతాలలో ప్రజలు నివసించే గ్రామాలకు ఐదు కిలోమీటర్ల రేడియస్ ప్రాంతాన్ని ఎంపిక చేసి ఆ సమీపంలో ఏనుగుల జాడ కనబడితే వెంటనే ఆ గ్రామంలోని అందరికీ ఒక్కసారిగా సమాచారం అందేలా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడు మనకు వాతావరణ శాఖ అందించే పిడుగులు పడే ముందు ఆ ప్రాంతంలోని మొబైల్ ఫోన్లన్నీ ఒక్కసారిగా ఎలా అయితే శబ్దం చేస్తాయో అలా ఈ ఆర్టిజిఎస్ టెక్నాలజీ ద్వారా అటవీ సరిహద్దు రేడియస్ ప్రాంతంలోని గ్రామాల్లో ఉన్న ప్రజల అందరి మొబైల్ ఫోన్లు ఇలా శబ్దం చేస్తాయన్నారు. దీంతో ఒక్కసారిగా అందరూ అప్రమత్తమయ్యే అవకాశం ఉంటుందని, దీన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి వివేక్ తెలిపారు.

'నేలపట్టు' ఎకో సెన్సిటివ్ జోన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

విదేశీ పక్షుల కిలికిల రావాలతో ప్రతి ఏడు సందర్శకులను, ప్రకతి ప్రేమికులను ఆకట్టుకునే నేలపట్టు ప్రాంతాన్ని జోనల్ మాస్టర్ ప్లాన్ లో భాగంగా మరింత అభివద్ధి చేసి, ఇటు టూరిజం అభివద్ధితోపాటుగా, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి అనే విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని సూళ్లూరుపేట డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ హారిక తెలిపారు. గత నెల జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన డీఎల్సీసీ సమావేశంలో జోనల్ మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయం అవసరమని, ఇందుకు సంబంధించి నేలపట్టు పక్షి అభయారణ్యం ఎకో సెన్సిటివ్ జోన్ కు సంబంధించి జోనల్ మాస్టర్ ప్లాన్ తయారుచేసి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు నేలపట్టు పక్షి అభయారణ్యం అభివద్ధికి తగిన సహకారాలు అందించాలని కలెక్టర్ ఆదేశించినట్లు హారిక తెలిపారు. దీనిని సమగ్రవంతంగా అమలు చేయడానికి ప్రతి ఒక్కరి కషి అవసరమని తిరుపతి సర్కిల్ సిసిఎఫ్ సెల్వం, జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో....



నేలపట్టు పక్షి అభయారణ్యం ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో అభివద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యాన్ని పాటిస్తూ అన్ని శాఖల సమన్వయంతో స్థానిక ప్రజల జీవనోపాధి, భద్రత, భవిష్యత్ తరాల ప్రకతి పరిరక్షణ వంటి అంశాలను ముఖ్యమైనవిగా భావించాలన్నారు.

జోనల్ మాస్టర్ ప్లాన్ అనేది పర్యావరణ పరిరక్షణతో పాటుగా స్థానిక అభివద్ధికి మార్గదర్శకంగా ఈ పథకం నిలవాలని కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు.

నేలపట్టు పక్షి అభయారణ్యం ఎకో సెన్సిటివ్ జోన్ గా ఉంచడానికి ఏర్పాటు చేసిన ప్రణాళిక ద్వారా పక్షుల నివాస ప్రాంతాలు, జీవ వైవిధ్యం, వన్యప్రాణుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతలు ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా అమలు చేయడానికి వీలు కలుగుతుంది. ముసాయిదా మాస్టర్ ప్లాన్లో రెండు కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలు, భౌతిక వనరులు, జీవనశైలి, నిషేధించవలసిన, ప్రోత్సహించవలసిన కార్యకలాపాలపై సమగ్ర సమాచారంతో నిఫూ ఉంటుంది. **-హారిక, డీఎఫ్ఓ సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా.**

బ్రహ్మోత్సవాలకు పుష్కరిణి సిద్ధం

ప్రజాశక్తి - తిరుమల

సెప్టెంబర్లో బ్రహ్మోత్సవ పండుగ రానుంది.. ఈ నేపథ్యంలో పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయడంతో అపుడే తిరుమలలో సందడి ప్రారంభమయ్యింది. ముందుగా పుష్కరిణి మరమ్మతు పనులు పూర్తి చేసి కొత్త హంగులతో తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకొచ్చారు. పుష్కరిణిలో పాత నీటిని తొలగించి, నీటి అడుగు భాగంలో పేరుకున్న ఇసుకను తొలగించారు. పాచిని తొలగించడానికి వాటర్వర్క్స్ విభాగంలోని దాదాపు వందమంది కార్మికులు రేయింబవళ్లు కష్టపడి శుద్ధి చేశారు. అంతేకాకుండా స్వామివారి పుష్కరిణి మెట్లకు ఆకర్షనీయమైన రంగులు, అద్దకంతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాదాపు కోటి లీటర్ల నీటితో స్వామివారి పుష్కరిణి నింపి మరమ్మతు పనులు పూర్తి చేశారు. స్వామివారి పుష్కరిణి మరమ్మతు పనుల నేపథ్యంలో ప్రతిరోజూ నిర్వహించే పుష్కరిణి హారతిని టిటిడి నిలిపేసింది.నెలరోజుల పాటు స్వామి పుష్కరిణిలోకి భక్తులను అనుమతించలేదు. ఆగస్టు 20 బుధవారం నుంచి భక్తులను పుష్కరిణిలోకి అనుమతించారు.

సెప్టెంబర్ 24 నుండి బ్రహ్మోత్సవాలు

తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్నాయి. ఇందుకోసం టీటీడీ అధికారులు విస్తత ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2వ తేదీన చక్రస్నానం ఉంటుంది. 16న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, 24న ధ్వజారోహణం, 28న గరుడ వాహనం, అక్టోబర్ 1న రథోత్సవం, అక్టోబర్ 2న చక్రస్నానం ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు ఉండనున్నాయి. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల రద్దీ దష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తారు. వద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు రద్దవుతాయి.

ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ANNAMAYYA BHAVAN
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో
పయనిస్తున్న దినపత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు
Prof. B.V. Muralidhar
Head, BOS Chairman,
Department of Political Science and Public
Administration, Dean,
SVU College of Arts,S.V. University, Tirupati

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా
ప్రగతి పథంలో పయనిస్తున్న
దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు
మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది
యర్రావారిపాలెం మండలం, తిరుపతి జిల్లా


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా
ప్రగతి పథంలో పయనిస్తున్న
దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు
అటవీక్షేత్రాధికారి వారి కార్యాలయ సిబ్బంది
బాకరాపేట, తిరుపతి జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
ప్రజాశక్తి సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి
45వ
వార్షికోత్సవం
ప్రజాశక్తి అభిమాని
రామచంద్రాపురం మండలం, తిరుపతి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
ప్రజాశక్తి సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి
45వ
వార్షికోత్సవం
మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది
రామచంద్రాపురం మండలం, తిరుపతి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా
ప్రగతి పథంలో
పయనిస్తున్న
దినపత్రిక ప్రజాశక్తి 45వ
వార్షికోత్సవం
సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు

ఎ.బాలక్రిష్ణయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
యర్రావారిపాలెం మండలం, తిరుపతి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కార్మిక, కర్షక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సందిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

వకుళ, సర్పంచ్
తిరుమలనగర్ గ్రామ పంచాయతీ,
తిరుపతి రూరల్ మండలం

మనోజ్‌కుమార్, సెక్రటరీ
తిరుమలనగర్ గ్రామ పంచాయతీ,
తిరుపతి రూరల్ మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ మరియు సిబ్బంది
యర్రావారిపాలెం మండలం, తిరుపతి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రజాశక్తి అభిమాని
రామచంద్రాపురం మండలం, తిరుపతి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

చైర్మన్
కె. గిరికుమార్ రెడ్డి, MSc(MPhil)

కరస్పాండెంట్
కె. స్వాతి, MSc, B.Ed.,

గీతాంజలి హై స్కూల్
గ్రామీణ బ్యాంకు ఎదురుగా, పీలేరు రోడ్డు, భాకరాపేట.
సెల్: 9550747770, 08584-243337, 8008725667

తూకివాకంలో..


టిడిఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్న కమిషనర్ మౌర్య

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు...

'స్వచ్ఛ సూపర్‌లీగ్' అవార్డు

కమిషనర్ మౌర్య చొరవతో అభివృద్ధి దిశగా.. / ఆస్తిపన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే మూడోస్థానం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

గత ప్రభుత్వ హయాంలో తిరుపతి కార్పొరేషన్ ఖజానా ఖాళీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరుపతి కార్పొరేషన్ కమిషనర్‌గా రావడానికి చాలా మంది సంకోచించారు. ఎన్.మౌర్య కమిషనర్‌గా బాధ్యతలు తీసుకుని 'ముళ్ళ కిరీటం'లా ఉన్న కమిషనర్ పదవికి వన్నె తెచ్చారు. వివాదాలకు దూరంగా అభివద్ధికి దగ్గరగా పనిచేస్తున్నారు. మున్సిపల్ ఖజానా చిల్లిగవ్వ లేకపోయినా సిబ్బందిని ప్రోత్సహించి, సహకారం అందించడంతో కార్పొరేషన్ ఓ పద్ధతి ప్రకారం గాడిలో పడింది. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కమిషనర్ మౌర్య అభివద్ధిపై శ్రద్ధ చూపడంతో అభివద్ధి పనులు గాడిన ఇప్పుడిప్పుడే పడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లకు సుమారు 120 కోట్ల రూపాయలు బకాయిలు పెండింగ్లో పెట్టి వెళ్లిపోయారు. కమిషనర్ మౌర్య ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడంతో ప్రస్తుతం కాంట్రాక్టర్లకు 60 కోట్ల పైగా బిల్లులు చెల్లించారు. అభివద్ధి పనులు మెల్లమెల్లగా ప్రారంభించి ఇప్పుడు ఊపందుకున్నాయి. కార్పొరేషన్ ఖజానా నింపేందుకు ఆస్తి పన్నులు ముఖ్యంగా మొండిబకాయలు, ఖాళీ స్థలాల్లో గత కొన్ని సంవత్సరాలుగా పన్నులు చెల్లించని వారిని గుర్తించి పన్నులు చెల్లించేలా చేయడంతో రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూళ్ల తిరుపతి కార్పొరేషన్ మూడోస్థానం చేరుకొని అవార్డును సాధించింది. దీంతోపాటు స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతి కార్పొరేషన్ మెరుగైన ర్యాంకు సాధించడానికి ప్రతిరోజు కమిషనర్ వార్డుల బాట పట్టడమే కాకుండా అక్కడ నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతి కార్పొరేషన్ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా కమిషనర్ మౌర్య, మేయర్ డాక్టర్ శిరీష స్వచ్ఛ సూపర్‌లీడ్ అవార్డును అందుకున్నారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు సిబ్బందికి ఆదేశాలిచ్చి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కషి చేశారు. తిరుపతి స్మార్ట్ సిటీ పథకంలో కొత్త మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మౌర్య బాధ్యతలు చేపట్టిన తర్వాత 70 శాతం పనులు పూర్తి చేశారు. ఇండోర్ స్టేడియం పూర్తి చేసి ప్రారంభించారు. వినాయక సాగర్ పనులు పూర్తి చేసి స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. దీంతోపాటు పార్కులు అభివద్ధి చేయడమే కాకుండా అక్కడ వసతులు కల్పించారు. ఇందిర ప్రియదర్శిని కూరగాయలు మార్కెట్ రికార్డు స్థాయిలో ఐదు కోట్ల రూపాయలు వేలంపాటలు పలికేలా చర్యలు తీసుకున్నారు. స్వచ్ఛంద్ర కార్యక్రమంలో మొక్కల పెంపకంతో పాటు పరిశు భ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వర్షాకాలంలో రోడ్లు పొంగకుండా ఉండేందుకు నగరంలో ప్రధానమైన డ్రైనేజ్ కాలువలు పూడికతీత పనులను పెద్ద ఎత్తున పూర్తి చేశారు. తెలుగు గంగ, కళ్యాణి డ్యాంలో నీటి సమస్య లేకుండా ప్రతిరోజు నగరవాసులకు తాగునీరు సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా వినాయక సాగర్ లో నిమజ్జనం ఏర్పాట్లను దగ్గరుండి చేస్తున్నారు. ఇటీవల తాతయ్యకుంట గంగమ్మ జాతర కూడా కమిషనర్ విజయవంతంగా నిర్వహించారు.

డయల్ యువర్ కమిషనర్ పున్ణ ప్రారంభం..

గత ప్రభుత్వ హయంలో నిలిపివేసిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని కమిషనర్ మౌర్య బాధ్యతలు చేపట్టిన తర్వాత 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమాన్ని ప్రతి సోమవారం ఉదయం 9 నుంచి 10గంటల వరకు నిర్వహిస్తున్నారు. దీనివల్ల 50 డివిజన్లలో ఉన్న ప్రజలు వారివారి నివాసాల నుంచే స్థానిక సమస్యలను ఫోన్ ద్వారా తెలియజేస్తున్నారు. ఫిర్యాదులను అందుకున్న కమిషనర్ సంబంధించిన అధికారులకు దష్టికి తీసుకెళ్లి వాటిని సమస్యను పరిష్కారం అయ్యిందా లేదా అని ప్రతిరోజూ సమీక్ష చేస్తున్నారు. ఈ కార్యక్రమం పెట్టడం వల్ల ప్రజలకు కమిషనర్ మరింత దగ్గర అయ్యారు. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో పేద ప్రజలతో పాటు రాజకీయ నేతలు కూడా వినియోగించుకోవడం విశేషం.

టిడిఆర్ బాండ్లతో ప్రజలకు ఊపిరి...

గత ప్రభుత్వ హయాంలో మాస్టర్ ప్లాన్ రోడ్డు పేరుతో ప్రజల భూములు బలవంతంగా తీసుకున్నారన్న ఆరోపణలున్నాయి. స్థలాలు కోల్పోయిన బాధితులకు అప్పట్లో ప్రభుత్వం టిడిఆర్ బాండ్లు ఇవ్వలేదు. దీనిపై తిరుపతి ప్రజలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో కమిషనర్ మౌర్య చొరవతో స్థలాలు కోల్పోయిన బాధితులను గుర్తించి వారి పేర్లను ఆన్లైన్లో చేర్చారు. తర్వాత బాధితులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి వారి వద్ద ఉన్న డాక్యుమెంట్స్ ఆధారంగా దాదాపు 300 పైగా బాండ్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో టిడిఆర్ బాండ్ల మేళా నిర్వహించడం కార్పొరేషన్ లో పెద్ద విజయవంతమైంది. దీంతో తిరుపతి ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది. ఈ విజయానికి కారణం కమిషనర్ మౌర్య చొరవతోనే సాధ్యమైందని నగరవాసులు అంటున్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్

తిరుపతి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ ఏర్పాటు చేసి సుమారు 35 సంవత్సరాలు అవుతుంది. ఇది మరమ్మతుకు గురి కావడంతో నగరంలో పెద్ద సమస్యగా మారింది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ పూర్తిగా మార్చాలంటే సుమారు 300 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. కార్పొరేషన్ వద్ద అంత నిధులు లేకపోవడంతో కమిషనర్ మౌర్య కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ(చెప్కో) తిరుపతి యుడిఎస్ ప్రక్షాళనకు దాదాపు 80 కోట్ల రూపాయలు వెచ్చించేందుకు ముందుకు వచ్చింది. ఇది కమిషనర్ మౌర్య చొరవతోనే సాధ్యమైంది. వీటికి సంబంధించిన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను సిద్ధం చేసి పంపారు. ఈ నిధులు మంజూరు అయితే తిరుపతికి పెద్ద సమస్యగా మారిన డ్రైనేజీ సమస్యను కొంతవరకు పరిష్కారం లభించినట్లే ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా మురుగునీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి విని యోగించేలా చర్యలు చేపడుతున్నారు.

రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా అవార్డు అందుకుంటూ..

భవిష్యత్ ప్లానింగ్ రూపకల్పన

తిరుపతి ఇస్కాన్ రోడ్డులో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఓ వీధిని ఎంపిక చేసి తీర్చిదిద్దనున్నారు. తిరుపతికి వచ్చే భక్తులు ఈ ప్రాంతంలో తిరిగేటపుడు ఆధ్యాత్మికత వాతావరణం ఉట్టిపడేలా ఈ వీధిని సుందరంగా, భక్తిపారవశ్యంగా ఉండేలా చేయనున్నారు.

స్కావెంజర్స్ కాలనీకి రంగులు వేయడమే కాదు. వారి జీవితాలను రంగులమయం చేయాలని వుంది. తిరుపతిని వెడ్డింగ్ డెస్టినేషన్గా మార్చాలని ఇటీవల తిరుపతి పర్యటనలో సీఎం. చెప్పారు. ఆ దిశగా ప్రణాళికలు జరగుతున్నాయి. పెళ్లిళ్లు, జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు అవ సరమైన అన్ని హంగులు మరో రెండేళ్లలో తిరుపతికి రానున్నాయి.

మరో రూ.50కోట్లతో నగరమంతా ప్రతి రోజూ నీరు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. శ్రీనివాసం సమీపంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయనున్నారు. లీలామహల్ వద్ద ఉన్న ఫిష్ మార్కెట్‌ను రేణిగుంట రోడ్డులోని ఓ మాస్టర్ ప్లాన్ రోడ్డు వద్దకు మార్చబోతున్నారు.

స్ట్రీట్ వెండింగ్పై సర్వే చేసి కార్డులు ఇచ్చి వెండింగ్ జోన్లు పెట్టడం వల్ల పుట్పాత్ ఆక్రమ ణలు తగ్గించబోతున్నాం

విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు ఉండకుండా ఉండేందుకు వివిధ రకాల చర్యలు చేపట్టనున్నారు. నగరంలో ఎక్కడ ఏ స్తంభం చూసిన విద్యుత్ వైర్లతో నిండిపోయి ప్రజలకు అసౌకర్యంగా ఉండటమే కాకుండా ప్రమాదాలుగా మారాయి. వీటిని తొలగించి అండర్ గ్రౌండ్ కేబుల్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు.

తిరుమల వాణిజ్య సముదాయాల్లోనూ...

శ్రీవారి భక్తులకు 'కియోస్కి' సేవలు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి చెంత దశాబ్దాలుగా నెలకొన్న దుకాణాలు ఆధునిక హంగులతో అధునాతన టెక్నాలజీతో త్వరలో శ్రీవారి భక్తులకు సౌకర్యవంతంగా మారనున్నాయి. ఇందులో భాగంగానే శ్రీవారి నిత్యాన్నదానం సమీపంలో శ్రీ లక్ష్మీనారాయణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో కియోస్కి మిషన్ ద్వారా సేవలందిస్తున్నాయి. భక్తులు ఇందులో తాము తినాల్సిన ఆహార పదార్థాలు భక్తులే ముందుగా నమోదు చేసుకుని క్యూఆర్ కోడ్ ద్వారా నగదు చెల్లించి వేచి ఉండే పరిస్థితి లేకుండా నేరుగా ఆహార పదార్థాలు పొందనున్నారు. ఈ విధానంతో భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించనున్నారు. అధునాతన టెక్నాలజీ తీసుకొని వచ్చి భక్తులకు సేవలందించాలని టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి పలుమార్లు దుకాణదారులతో సమావేశాలు నిర్వహించి ఆదేశించారు. శ్రీ లక్ష్మీ నారాయణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నూతనంగా దుకాణం ముందు ఉంచిన కియోస్కి మిషన్ భక్తులకు అందుబాటులో ఉంచారు. ఈ విధానం ద్వారా భక్తులకు ఎంతో సౌకర్యం వంతంగా ఉందని ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకుడు భీమవరపు కోదండరామిరెడ్డి 'ప్రజాశక్తి'కి తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి..!

విద్యార్థిగా, పరిశోధకునిగా, అధ్యాపకునిగా..
ఎస్వీయూతో పెనవేసుకున్న అనుబంధం
'ప్రజాశక్తి'తో ఆచార్య విజయభాస్కరరావు



ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విద్యార్థిగా, పరిశోధకుడిగా, అధ్యాపకుడిగా వివిధ విభిన్న కోణాల్లో విశిష్టంగా రాణించిన వ్యక్తి ఆచార్య ఎస్. విజయ భాస్కర్ రావు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఇన్చార్జ్ ఉప కులపతుల నియామకంలో భాగంగా సీనియర్ ఆధ్యాపకుల జాబితాలో ఉన్నటువంటి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య ఎస్ విజయభాస్కరరావు నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి ఇన్చార్జ్ ఉపకులపతిగా పని చేశారు. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మనోభావాలను పంచుకున్నారు. నిరంతర పరిశోధకుడిగా, పరిశోధన అంశాల పట్ల విశ్లేషకుడిగా, విద్యార్థులకు పరిశోధనలలో మంచిగా సబ్జెక్టు బోధించే నిష్ణాతుడిగా, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి కూడా ప్రావీణ్యం కలిగిన వ్యక్తిగా అనేక రంగాలలో పరిశోధనలు చేసి అనేక అవార్డులు, రివార్డులు ఆయన సొంతం చేసుకున్నారు.

ప్రొఫెసర్ ఎస్. విజయభాస్కర్ రావు 1963లో ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లాలోని ఆత్మకూరు గ్రామంలో ఎస్. కష్ణమూర్తి, ఎస్. శకుంతలమ్మ దంపతులకు జన్మించారు. ఇంటర్‌వరకూ ఆత్మకూరు ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో చదివారు. డిగ్రీ ఉస్మానియా కాలేజ్, పీజీ ఫిజిక్స్లో ఎలక్ట్రానిక్స్ స్పెషలైజేషన్తో కర్నూల్ పీజీ సెంటర్లో పూర్తి చేశారు. ఎమ్‌ఫిల్ ను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 1988లో పూర్తి చేశారు. భౌతిక శాస్త్రంలో 1991లో ఎస్వీ యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ అవార్డును అట్మాస్ఫిరిక్ సైన్స్లో పూర్తి చేశారు. పరిశోధన పూర్తయిన వెంటనే 1992లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. ఆ తర్వాత 2001లో అసోసియేట్ ప్రొఫెసర్ గా, 2009 నుంచి ప్రొఫెసర్ గా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పని చేస్తున్నారు. తన 33 ఏళ్ల అపారమైన బోధనా, పరిశోధనా అనుభవం ఆధారంగా భౌతిక శాస్త్రంలో వివిధ విద్యా విషయాలపై వివిధ పరిశోధన ఏరియాలలో అంతర్జాతీయ జర్నల్స్ / పుస్తకాలలో మొత్తం 176 పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు. జాతీయస్థాయిలోని జర్నల్స్ లలో మొత్తం 23 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆయన ఆధ్వర్యంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సదస్సులను, వర్క్ షాపులను, కాన్ఫరెన్స్ లను సమర్ధవంతంగా, విజయవంతంగా నిర్వహించారు. భౌతిక శాస్త్ర రంగంలో అకడమిక్ అసైన్మెంట్లు, వివిధ పరిశోధనల నిమిత్తం దక్షిణ కొరియా, మలేషియా, నెదర్లాండ్స్, బెల్జియం, జర్మనీ, స్వీడన్, నార్వే, డెన్మార్క్, బ్రిటన్, థాయిలాండ్, నేపాల్, అమెరికాలను సందర్శించారు. ఇప్పటివరకు ఆయన 48 మందికి పరిశోధకులకు పీహెచ్డీ లో విజయవంతంగా మార్గనిర్దేశం చేశారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలోని భౌతిక శాస్త్ర విభాగానికి చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా, డీఎస్ టి పర్స్ సెంటర్ కు డైరెక్టర్ గా, ఎస్వీయూలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ గా అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు పరిశోధన రంగంలో నాణ్యమైన పరిశోధనలు తీసుకొచ్చేందుకు కషి చేస్తున్నారు. యుజిసి ఎస్వీయు సెంటర్ ఎంఎస్ టి రాడార్ అప్లికేషన్స్ కు డైరెక్టర్ గా, అడ్వాన్స్ సెంటర్ ఫర్ అట్మాస్ఫెరిక్ సైన్స్ కు కోఆర్డినేటర్ గా, ఎంటెక్ స్పేస్ టెక్నాలజీ ప్రోగ్రాంకు కోఆర్డినేటర్ గా, సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ స్టడీ కి డిప్యూటీ కోఆర్డినేటర్ గా, వివిధ పదవులలో ఆయన సమర్ధవంతంగా పారదర్శకతంగా పరిపాలన సాగించారు అనడానికి అతని పదవులే నిదర్శనం.

అంతేకాదు శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 2017 జనవరిలో నిర్వహించిన 104వ ఇండియన్ సైన్స్ కాంగ్రెసులో ఆర్గనైజింగ్ సెక్రటరీగా తన సేవలను పూర్తిస్థాయిలో అందించి వర్సిటీకి నాక్ ఏ ప్లస్ గ్రేడ్ తీసుకురావడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైంది. ఆయన నిరంతర, నిత్య పరిశోధకుడు చెప్పడానికి ఇప్పటివరకు ఆయన పూర్తి చేసిన 10 పరిశోధన ప్రాజెక్టులను 2026.58 లక్షల రూపాయల ప్రాజెక్టులను సమర్ధవంతంగా పూర్తి చేశారు. కొలాబరేట్ ప్రాజెక్టులు రెండు మొత్తం 453.4 లక్షల రూపాయలను సమర్ధవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం 4 పరిశోధన ప్రాజెక్టులు 110 కోట్ల రూపాయల ప్రాజెక్టులు పరిశోధన చేస్తూ ఉన్నారు.

ఆయన బోధన, పరిశోధనలకు మెచ్చి 2009వ సంవత్సరంలో బెస్ట్ టీచర్ అవార్డును ఎస్వీ యూనివర్సిటీ నుంచి గ్రహించారు. ఫెలో ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ న్యూఢిల్లీకి ఎంపికయ్యారు. ఇండియన్ సైంటిఫిక్ ఎక్స్పెడిషన్ టు అంటార్కిటికా లో పాల్గొన్నారు. ఆచార్య విజయభాస్కరరావు చేసిన పరిశోధనలకు కషి ఫలితంగా ఐఈటిఈ ఆచార్య కే. శ్రీనివాసన్ మెమోరియల్ అవార్డును 2012లో, ఆంధ్రప్రదేశ్ సైంటిస్ట్ అవార్డును 2012లో ఆయనను వరించాయి. దేశంలోనూ, రాష్ట్రంలోనూ వివిధ అకాడమీ ఆఫ్ సైన్స్ లకు, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సంస్థలకు, మెటీరియాలజీ అండ్ ఓషియాగ్రఫీ సంస్థలకు, వివిధ విశ్వ విద్యాలయాలకు కౌన్సిల్ మెంబర్ గా, ఫెలో గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్ గా, అడ్వైజరీ కమిటీలకు సభ్యునిగా, చైర్‌పర్సన్ గా అన్ని విధాలుగా ఆయన ఉత్తమ సేవలు అందించారు.

ఆచార్య ఎస్ విజయభాస్కరరావు విద్యార్థి దశ నుంచి ఉన్నతమైన పరిశోధనలు తీసుకురావాలని నిరంతర కషితో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం ఫిల్, పీహెచ్డీలు పూర్తిచేసి పరిశోధనలలో తన తోటి సహచరులకు, పరిశోధకులకు, విద్యార్థులకు ప్రత్యేకమైన బోధన, పరిశోధన లలో సూచనలు, సలహాలు ఇస్తూ ఒక విజన్ ఉన్న ఆధ్యాపకుడిగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగంలో ఆయన విధులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పరిశోధన రంగంపై ఆసక్తి కల్పించడంలో ప్రత్యేకమైన చొరవను చూపిస్తూ విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలను పరిశోధనా రంగంలో అందిస్తున్నారు. విశేష బోధన, పరిశోధన అనుభవం కలిగిన సీనియర్ ఆచార్యులైన ఆచార్య ఎస్. విజయభాస్కరరావును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆయన సీనియార్టీ, సిన్సియారిటీ, బోధన, పరిశోధన అనుభవాలను దష్టిలో ఉంచుకొని ఏదో ఒక విశ్వ విద్యాలయానికి ఉపకులపతిగా నియమించడం వలన ఎంతో అభివద్ధి జరుగుతుందని విద్యార్థి సంఘాల నేతలు అంటున్నారు. విశ్వవిద్యాలయాలలో ఇలాంటి పరిపాలన, బోధన అనుభవం కలిగిన, నీతి, నిజాయితీకి మారుపేరైన, పారదర్శకత కలిగినటువంటి పరిశోధనా రంగంలో విశేషమైన అనుభవం కలిగినటువంటి సీనియర్ ఆచార్యులకు విశ్వవిద్యాలయాల ఉప కులపతిగా నియమించడం పట్ల బోధనా, పరిశోధన రంగంలో ఆ విశ్వవిద్యాలయం రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎంబిఏనా..ఎంసీఏనా..!

ఆర్‌సిఆర్ బిజినెస్ స్కూల్ డైరెక్టర్ వి.రవికుమార్ చౌదరి

ప్రజాశక్తి - క్యాంపస్

సాధారణ డిగ్రీ లేదా ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసుకున్న ఎంతోమంది విద్యార్థులకు ఆ తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఉన్న రెండు ముఖ్యమైన ప్రొఫెషనల్ కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్(ఎంబిఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఏ). అయితే విద్యార్థులు ఏ కోర్స్ వైపు ఉన్నత అవకాశాలు ఉన్నాయనే అంశంపై పూర్తిస్థాయి అవగాహన రాహిత్యంతో ఉంటారని ఆర్ సి ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ కళాశాల డైరెక్టర్ వి.రవికుమార్ చౌదరి వెల్లడించారు. ఎంసీఏ, ఎంబీఏ కోర్సులలో ఏది మంచిది? అనే అంశంపై రవికుమార్ చౌదరి 'ప్రజాశక్తి'ద్వారా వివరించే ప్రయత్నం చేశారు. ఆయన మాటల్లోనే..

ప్రతి విద్యార్థి జీవితంలో డిగ్రీ తర్వాత దశ ఎంతో కీలకం. ఏ కోర్సు చేయాలనే సందిగ్ధంలో ఉంటారు. మంచి కోర్సు ఎంపిక అనేది భవిష్యత్‌లో వారు ఏ రకమైన ఆర్థిక, సామాజిక, వృత్తిపరమైన, విజయవంతమైన జీవితాన్ని గడుపుతారో నిర్ణయిస్తుంది. ఎంబిఏ, ఎంసిఏ అనేది ఉన్నత విద్యపరంగా విద్యార్థులకు అందుబాటులో ఉన్న రెండు ప్రముఖమైన ప్రొఫెషనల్ కోర్సులు. ఈ రెండు కోర్సులు వ్యాపార, కార్పొరేట్, ఐటి రంగాలలో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాన్ని అందిస్తాయి. అయితే ఎంబిఏ, ఎంసిఏలలో ఏది మంచి కోర్సు అనేది నిపుణులు కూడా స్పష్టంగా సమాధానం చెప్పలేరు. ఎందుకంటే ఈ రెండు కోర్సులు ఒకదానికొకటి విభిన్నమైనవి. ఒకరు అడ్మినిస్ట్రేషన్ రంగంలోనూ, ఇంకొకరు కంప్యూటర్ అప్లికేషన్ రంగంలోనూ దిట్ట. కావున ఈ రెండింటిలో ఏది చేరాలనేది విద్యార్థుల ఆసక్తిని బట్టే. లక్ష్యాలు, స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని కోర్సు ఎంపిక చేసుకోవడం ముఖ్యం. డిగ్రీలో ఏ సబ్జెక్టు తీసుకున్నా ఎంపిక చేరవచ్చు. అయితే ఎంసిఏ చేరాలంటే ఇంటర్‌లో మ్యాథమెటిక్స్ ఒక ప్రత్యేకమైన సబ్జెక్టుగా చదివి ఉండాలి.

ఎంబిఏ కోర్సు : జాతీయస్థాయిలో నిర్వహించిన ఒక సర్వే ప్రకారం యువతను ఆకర్షిస్తున్న క్రేజీ కోర్సులలో ఎంబీఏ ముందు వరుసలో ఉంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లాంటి ప్రసిద్ధి చెందిన టాప్ కళాశాలల్లో క్యాట్, మ్యాట్ మొదలైన ప్రవేశ పరీక్షల ద్వారా ఎంబీఏ అడ్మిషన్లను పొందవచ్చు. కంపెనీల నిర్వహణకు అవసరమైన మానవ వనరులను అందించడం ఈ కోర్సు యొక్క ప్రధాన లక్ష్యం. వ్యాపార, కార్పొరేట్ రంగాలలో కీలక బాధ్యతల నిర్వహణ చూస్తున్న మేనేజింగ్ డైరెక్టర్లు, సీఈవోలు, బిజినెస్ మేనేజర్లు ఎక్కువ మంది ఎంబీఏ కోర్సు చేసిన వాళ్లే. కార్పొరేట్ కెరియర్ సొంతం చేసుకోవాలనుకునే వాళ్ళు ఎంబీఏ కోర్సు చేరడం ఎంతో ఉత్తమం.

ఎంసీఏ కోర్సు .. కంప్యూటర్ ఇంజనీరింగ్‌కు దీటైన కోర్సుగా ఎంసీఏ కోర్సుకు ప్రత్యేకమైన పేరు ఉంది. ఇది కంప్యూటర్స్, ఐటీ రంగానికి సంబంధించిన ఉన్నత విద్యా కోర్సు. మానవ జీవితంలో కంప్యూటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని మనకు బాగా తెలుసు.మన దైనందిన జీవితానికి ఐటీ నెట్‌వర్కింగ్ ఒక వెన్నెముకగా మారింది. ఇప్పుడు ప్రతిది ఐటీ పరిధిలోకి వస్తుంది. కంప్యూటర్స్ పై ఆసక్తి ఉండి రోజురోజుకు విస్తరిస్తున్న ఐటీ పరిశ్రమలో జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయిలో మంచి ఉద్యోగం సంపాదించాలనుకుంటే ఎంసీఏ కోర్సు ఎంచుకోవచ్చు అని రవికుమార్ చౌదరి వెల్లడించారు. గణిత శాస్త్రం పై పట్టు, ప్రాక్టికల్స్ ఓరియంటేషన్, ప్రాబ్లమ్స్ సాల్వింగ్ నైపుణ్యాలు ఉన్నవారు ఎంసీఏ కోర్సును ఎన్నుకోవడం వలన ఎన్నో మంచి అవకాశాలను సొంతం చేసుకోవచ్చన్నారు. ఎంసీఏ విద్యార్థులకు ప్రధానంగా ఉపాధిని కల్పించే రంగం సాఫ్ట్వేర్ రంగం.

ఏ విభాగంలో రాణించాలనుకున్న, కెరీర్ పరంగా ఎదగాలనుకున్న తగిన స్కిల్స్ ను పెంచుకోవడం, ముఖ్యంగా భవిష్యత్తు దక్పథం, సల సల కాగే పట్టుదల, వ్యక్తిత్వ వికాసం, సానుకూల వైఖరి, ఆర్థిక క్రమశిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంచుకోవడం ముఖ్యమని విద్యార్థులు గుర్తించాలి.

పాడి పరిశ్రమ గౌరవప్రదమైన వృత్తి : శ్రీజ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ మహిళలకు పాడి పరిశ్రమను ఒక గౌరవప్రదమైన వత్తిగా మార్చిందని ఆ సంస్థ పిఆర్ఓ తెలిపారు. తెలుగులో శ్రీజ అంటే లక్ష్మి – సిరిసంపదల దేవత. శ్రీ వేంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ప్రధాన కార్యాలయం ఉన్న శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, వేలాది గ్రామీణ మహిళలకు ఆశ, గౌరవం, ఆర్థిక స్వేచ్ఛకు ఒక దీపస్తంభంలా నిలుస్తోందన్నారు. తమ పిల్లల నోట్‌బుక్‌ల కోసం డబ్బు అడగాల్సిన పరిస్థితి నుండి, వారి యూనివర్సిటీ ఫీజులను జమ చేయడానికి, గర్వంగా బ్యాంకులలోకి నడిచే స్థాయికి, శ్రీజకు చెందిన 29వేల మంది మహిళలు, ఇప్పుడు పాల బిల్లుల ద్వారా సంవత్సరానికి రూ.1 లక్షకు పైగా సంపాదిస్తూ 'లక్షపతి దీదీలు'గా మారారన్నారు. 2014లో ఎన్‌డిడిబి డెయిరీ సర్వీసెస్ సాంకేతిక సహకారంతో పూర్తిస్థాయి మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థ (ఎంపీవో)గా స్థాపించబడిన శ్రీజ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని 14 జిల్లాల్లో 1.20 లక్షల మంది మహిళా సభ్యులతో, ప్రపంచంలోనే అతిపెద్ద మహిళల యాజమాన్యంలోని పాల సంస్థగా ఎదిగింది. ఈ మహిళల్లో చాలా మంది (95శాతం) కేవలం రెండు, మూడు పాడి పశువులు ఉన్న చిన్న, సన్నకారు రైతులే. అయినప్పటికీ వారి సంకల్పం, శ్రీజ మద్దతు వారి జీవితాలలో ఒక కొత్త అధ్యాయాన్ని తెరిచాయి అన్నారు. గ్రామీణ మహిళల జీవితాలలో పరివర్తనాత్మక ప్రభావాన్ని గుర్తిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌కు, కుప్పం సమీపంలోని పోగురుపల్లి గ్రామం వద్ద 4 లక్షల ఎల్ ఎల్ పిడి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ డెయిరీ ప్రాసెసింగ్ ప్లాంట్, 30 ఎంటీ సామర్థ్యంతో స్కిమ్డ్ మిల్క్ పౌడర్ ప్లాంట్ 2 ఎంటీపీడీ సామర్థ్యంతో పశువుల దాణా తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి 47.49 ఎకరాల భూమిని మంజూరు చేసింది. శ్రీజ ప్రభావవంతమైన ప్రయాణం అంతర్జాతీయ గుర్తింపును పొందింది, 2023లో చికాగోలో ఇంటర్నేషనల్ డెయిరీ ఫెడరేషన్ (ఐడిఎఫ్) నిర్వహించిన, వరల్డ్ డెయిరీ సమ్మిట్‌లో 173 దేశాల సంస్థలను అధిగమించి డెయిరీ రంగంలో, మహిళా సాధికారతలో ఆవిష్కరణకు ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకుంది. నిర్మాణాత్మక మద్దతు, పారదర్శక వ్యవస్థలు, సామూహిక బలం సాధారణ మహిళలను 'లక్షపతి దీదీలు'గా ఎలా మార్చగలవో చూపిస్తూ, వారి జీవితాలలోకి శ్రేయస్సు, గౌరవం, కలలు కనే ధైర్యాన్ని తీసుకువస్తూ శ్రీజ ఒక ఆశాకిరణంగా నిలుస్తుందన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ మరియు
వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా
ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
మరియు వినాయక చవితి శుభ సందర్భంగా
పిల్లాపాపలతో, మీరు, మీ కుటుంభ సభ్యులు
సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
వినాయక చవితి శుభాకాంక్షలు

లోకనాథం, కాంట్రాక్టర్ తిరుమల

గణపతి బప్ప మోరియా ❋ గణపతి బప్ప మోరియా ❋ గణపతి బప్ప మోరియా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని కోరుకుంటూ విలేకర్లకు, సిబ్బందికి మరియు
తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు, సిబ్బందికి,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

పి.పెంచులయ్య,
మాజీ ధర్మప్రచార పరిషత్ సభ్యులు,
తిరుమల తిరుపతి దేవస్థానం
తిరుపతి జిల్లా.

పి. ప్రసాద్,
తిరుపతి జిల్లా.

రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌లో అగ్రగామి అనంత్‌రాజ్

జైగోవింద గర్ నిర్మాణ్ లిమిటెడ్ నిర్వహకులు పసుపులేటి శివప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి సిటి: ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ అనంత్‌రాజ్ లిమిటెడ్ 1969 నుంచి భారతదేశ రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌లో అగ్రగామిగా ఉందని ఆ సంస్థ మేనేజింగ్ పార్టనం జైగోవింద గర్ నిర్మాణ్ లిమిటెడ్ నిర్వహకులు పసుపులేటి శివప్రసాద్ తెలిపారు. స్థానిక ఎంఆర్ పల్లి సర్కిల్ సమీపంలోని ఎలైట్‌ప్లాజాలోని ఆ సంస్థ కార్యాలయంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ అనంత్‌రాజ్ లిమిటెడ్ ఆద్వర్యంలో తిరుపతి విమానాశ్రయానికి చేరువలో అశ్రయ్-2 ప్రాజెక్టు పేరుతో అపార్టుమెంట్ నిర్మాణాలు చేపట్టామన్నారు. అతిపెద్ద ప్రాజెక్టు అయినా, అతితక్కువ ధరకు వినియోగదారులకు అందిస్తున్నామన్నారు. కేవలం రూ.19 లక్షలకు 2బిహెచ్‌కె ఇంటిని అందిస్తున్నామన్నారు. ఇక్కడ ఇండోర్‌గేమ్స్ క్రీడాలు ఆడేందుకు అవసరమైన ఆటస్థలం, రెస్టారెంట్, ఫంక్షన్ హాల్, విశాలమైన గదులు, అహ్లాదకరమైన వాతావరణంలో నిర్మిస్తున్నామన్నారు. ఇందులో ఇళ్లు బుక్ చేసుకున్న వారికి ఈఎంఐ సౌలభ్యం కూడా కల్పిస్తున్నామన్నారు. జీరో పర్సెంట్ వడ్డీతో 3 సంవత్సరాల వ్యవధిలో మొత్తం సొమ్మును కంతులు వారీగా చెల్లించే అవకాశం కూడా కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7997509777, 8929800666 పోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విలువలతో కూడిన విద్యను అందించడమే చిన్మయ కర్తవ్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: భావిబారత పౌరులైన విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే చిన్మయ విద్యాలయం కర్తవ్యమని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ భూమా నీలిమా తెలిపారు. 150 బైపాస్‌రోడ్డు దామినేడు సమీపంలోని టోయోటా షోరూమ్ ఎదురుగా పన్నీరుకాల్వ వద్ద ఏర్పాటు చేసిన ఆ స్కూల్ ప్రాంగాణంలో ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ తిరుపతి చిన్మయ విద్యాలయం, శ్రీవెంకటేశ్వరస్వామి పవిత్ర పాదాల వద్ద ఉంది. విద్య అనేది మన స్వంత అజ్ఞానం యొక్క ప్రగతిశీల ఆవిష్కరణ. 1953లో స్థాపించబడిన చిన్మయ మిషన్ భారతదేశం ఆధ్యాత్మిక కాన్వాస్‌పై మార్గదర్శక కాంతిగా ఉద్భవించింది. వేదాంత గురువు, స్వామి చిన్మయానంద పట్ల లోతైన భక్తి స్వరూపం. విద్య శక్తిని గుర్తించి, యువ మనస్సులను విలువలు, జ్ఞానం శ్రేష్ఠతతో పెంపొందించే పాఠశాలను ఊహించారు. అవిశ్రాంత ప్రయత్నాల ద్వారా చిన్మయ విద్యాలయాలు ఈరోజు సంపూర్ణ విద్యకు దీపస్తంభాలుగా నిలుస్తున్నాయన్నారు. 2011లో తిరుపతిలో స్థాపించబడిన చిన్మయ విద్యాలయం గత 14 సంవత్సరాలుగా చైతన్యవంతంగా అభివృద్ధి చెందింది. ఎల్‌కెజి నుండి 12వ తరగతి వరకు, మా సంస్థ సిబిఎస్‌ఈ పాఠ్యాంశాలను సమర్థించింది, అదే సమయంలో విద్యార్థులు విద్యాపరంగా, అంతకు మించి రాణించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. స్థిరమైన బోర్డు పరీక్షల్లో విజయం సాధించడం, ఇంటర్-స్కూల్ పోటీల్లో పాల్గొనడం, బాలవిహార్ పోటీల్లో గెలుపొందడం మా విద్యార్థుల అంకితభావానికి నిదర్శనం. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, సాంకేతికతతో నడిచే విద్య-పరిచయం అత్యాధునిక కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, విజ్ఞానం నిధుల నిల్వ ఉన్న లైబ్రరీ, ఆధునిక స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను స్వీకరించాము. విద్యాలయం అద్భుతమైన మూడు-అంతస్తుల భవనంగా ఉంది, విశాలమైన అభ్యాస స్థలాలు, సురక్షితమైన పర్యావరణం, స్వచ్ఛమైన తాగునీరు చక్కగా ఉంచబడిన భద్రతా చర్యలను అందిస్తుందన్నారు. దశాబ్దాలుగా వివేకం, క్రమశిక్షణ, ప్రేమతో యువకులను తీర్చిదిద్దుతున్న సంస్థ చిన్మయ విద్యాలయాన్ని నిర్వచించే గొప్ప విలువల గురించి మాట్లాడటం గర్వకారణం. చిన్మయ బ్యానర్‌లో ప్రీప్రైమరీ స్కూల్‌ను ప్రారంభించే దిశగా మనం ఒక అడుగు వేస్తున్నప్పుడు, ఈ సంస్థను ప్రత్యేకంగా, ప్రభావవంతంగా మార్చే మార్గదర్శక సూత్రాలను అర్థం చేసుకోవడం చాలా అవసరం. చిన్మయ విద్యాలయ హృదయంలో విద్య కేవలం విద్యావేత్తలకు సంబంధించినది కాదు, పాత్ర-నిర్మాణానికి సంబంధించినది అనే నమ్మకం ఉంది. స్వామి చిన్మయానంద బోధనల నుండి ప్రేరణ పొందిన ఈ పాఠశాల చిన్న వయస్సు నుండి పిల్లలలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తుంది. ఇది వారు సమగ్రత, కరుణ, సమాజం పట్ల లోతైన బాధ్యతతో ఎదుగుతారని నిర్ధారిస్తుందన్నారు. విలువలతో కూడిన విద్యను అందపుచ్చుకుని, ఉన్నత శిఖరాలకు ఎదిగి, దేశాబివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయి. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7995813624 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

నిర్మాణ రంగంలో నాణ్యతకు మరో పేరు ఆదిత్య బిల్డింగ్ సొల్యూషన్స్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: గత దశాబ్దాకాలానికి పైగా నిర్మాణ రంగంలో నాణ్యతకు మారు పేరుగా ఆదిత్య బిల్డింగ్ సొల్యూషన్స్ నిలుస్తోందని ఆ సంస్థ అధినేత మేళం నరేంద్ర తెలిపారు. స్థానిక తిరుమల బైపాస్‌రోడ్డులోని ప్రకాశం మున్సిపల్ పార్కుకు అత్యంత సమీపంలో ఉన్న ఆసంస్థ కార్యాలయంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఆదిత్య బిల్డింగ్ సొల్యూషన్స్ ద్వారా అప్రూవల్స్, బిల్డర్స్, కన్సెక్షన్స్, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్స్‌లో తమకు తామే సాటిగా నిలిచామన్నారు. దశాబ్దకాలానికి పైగా నగరంలో తమ కార్యాకలాపాలు నిర్వహిస్తూ నాణ్యతకు మారు పేరుగా నిలిచామన్నారు. వినియోగదారులకు మన్నిక, నాణ్యతకు గట్టి భరోసా ఇస్తున్నామన్నారు. 30 సంవత్సరాలుగా సివిల్ ఇంజనీరింగ్‌లో రాణిస్తూ, ఆ అనుభవంతో పది సంవత్సరాలుగా తిరుపతిలో తమ సంస్థ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. హాస్పిటల్స్, స్కూల్స్, బారీ షాఫింగ్ మాల్స్ ర్మాణాకి సంబంధించిన డిజైనింగ్, ప్లానింగ్, ఆకర్షణీయంగా అందిస్తూ, త్వరతగతిన అప్రూవల్స్‌ను ఇప్పిస్తూ, వినియోగదారులు అభిరుచులకు తగ్గట్టు నిర్మాణాలను డిజైన్ చేసి అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు కేవలం తిరుపతి, పరిసరాల ప్రాంతాల్లోనే 70కి పైగా బారీ భవంతులు నిర్మించామన్నారు. పంచాయతీ, కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో కూడా ఇంటి నిర్మాణానికి అవసరమైన అప్రూవల్స్ త్వరగతిన అందించి, వినియోగదారుల మన్ననలను పొందుతున్నామన్నారు. తమ సేవలు అవసరమైన వారు 9133533289 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

సొంతింటి కల సాకారం

ప్రకృతి అండ్ డెవలపర్స్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట మండలం, పేర్నాడు గ్రామం, కాడపత్ర ఎస్టీ కాలనీలో సుమారు 26 కుటుంబాలు కొన్ని దశాబ్దాల నుండి నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్నారు. స్థానిక రైతులు కొందరు దారిని ఆక్రమించుకున్న కారణంగా, గిరిజనులు నివసిస్తున్న కాలనీకి, పేర్నాడు ఊరికి దారి సౌకర్యం లేక, పొలాల గట్లపై నుండి వెళుతున్నారు. దారి సౌకర్యం లేని కారణంగా గిరిజన కుటుంబాలలో ఎవరికైనా ఆరోగ్యం బాగా లేకపోతే భుజాలపైన మోసుకు వెళ్లాల్సిన దుర్భర పరిస్థితి ఉంది. ఎస్టి కాలనీకి స్మశానానికి దారి లేకపోవడం కారణంగా చనిపోయిన వారిని పొలాల గట్లపై మోసుకు వెళ్లడానికి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విన్నవించగా సానుకూలంగా స్పందించిన తిరుపతి జిల్లా కలెక్టర్ సాధ్యమైనంత తొందరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జిల్లాఅధ్యక్షురాలు, ఎలుగోటి రేవతి, ఉపాధ్యక్షురాలు, పనాబాకుల కల్పనా,పెర్నాడు, గిరిజనులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డేకు 5 అర్జీలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం:దొరవారిసత్రం, మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో, సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేకు 5 అర్జీలు వచ్చినట్లు, తహశీల్దార్ శైల కుమారి తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలకోసం 3, వల్టా చట్టం కోసం 1 అన్నదాత సుఖీభవకోలసం కొన్ని వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మునిరజా, హెూసింగ్ ఎఈ మోహన్, సీనియర్ అసిస్టెంట్ కె.వాసుదేవయ్య, తదితరులు ఉన్నారు.







ప్రజాశక్తి 45 వార్షికోత్సవం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

యం. నరసింహా రెడ్డి
స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్, టిటిడి, తిరుపతి

యం. దిలీప్ కుమార్ రెడ్డి
స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్, తిరుపతి.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

నవజీవన్ చారిటబుల్ కంటి వైద్యశాల

తిరుచానూరు, తిరుపతి - 3, ఫోన్ : 2239992, 2238623

నేత్ర దానం - మహాదానం

డాక్టర్ శ్రీధర్ ఆచార్య గారు నవజీవన్ కంటి వైద్యశాలను స్థాపించారు. అప్పటి నుంచి

1. ఎంతో మంది అంధులకు, పేద ప్రజలకు, కంటి చూపు కోసం ఎన్నో శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించి మందులు కూడా ఇచ్చి ఎంతో మందికి ప్రపంచాన్ని చూపిస్తున్నారు.
2. కంటి చూపు లేని పిల్లలకు ఉచితంగా విద్యతోపాటు, ఆరోగ్యము, వసతి కల్పిస్తున్నారు.
3. అనాథ వృద్ధులకు ఉచితంగా నివాసం, భోజన సదుపాయం కల్పిస్తున్నారు.
4. కార్పొరేట్ వైద్యశాలకు ధీటుగా కంటి వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారు.

Dr. K.S. Acharya
President

SREE RAMA ENGINEERING COLLEGE
(AUTONOMOUS)

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu)
Recognised under section 2(f) of the UGC Act, 1956
Rami Reddy Nagar, Karakambadi Road, Tirupati - 517 507.
Ph.: 99634 66669, 97045 66669 I www.sreerama.ac.in I Email : info@sreerama.ac.in

Sri M. Rami Reddy, M.A., H.D.C.
Chairman

B.Tech Courses	M.Tech Courses
Civil Engineering	Structural Engineering
Electrical & Electronics Engineering	Embedded Systems
Mechanical Engineering	VLSI Design
Electronics & Communication Engineering	Computer Science & Engineering
Computer Science & Engineering	
Artificial Intelligence & Data Science	Master of Business Administration

AP-EAPCET/ICET/PGECET/ECET CODE: SRET

Salient Features

- NBA and NAAC accreditation for quality assurance.
- AICTE sponsored IDEA lab for promoting innovation, hands-on learning and interdisciplinary project development among students and faculty.
- Highly qualified and experienced faculty members committed to academic excellence, research and mentorship.
- Smart classrooms and Wi-Fi enabled campus for an enhanced learning experience.
- Well stacked library with digital access.
- The college is committed to create a balanced atmosphere of academic, cultural, sports and yoga activities.
- Dedicated placement cell ensuring training, mock interviews and strong campus recruitment with consistent placement record.
- Well-equipped and state-of-the art laboratories.
- Bus facility available from Tirupati, Chandragiri, Srikalahasti and Koduru.
- Dedicated girls hostel located on the college campus with hygienic food, gym and indoor games facilities.
- MoU's with reputed industries for internships, training programs, projects, guest lectures and placements.
- Student and faculty membership with professional societies like IEEE, ISTE, IETE, ISET, CSI etc..,

Achievements by SRET

AICTE IDEALab · CERTIFICATE · CERTIFICATE AICTE FIT INDIA CHALLENGE 2021-22 · eyantra Engineering a better tomorrow

Vision

To become one of the nation's leading educational institutions by transforming the students into multifaceted individuals with a penchant for academic excellence in the field of Engineering & Management, instilling in them moral and ethical values, and empowering them to meet global challenges as responsible citizens.

Mission

M1 : By imparting quality teaching and value-based education to create competent computer science professionals.

M2 : Acquaint professionals with technical and managerial skills in Multi-disciplinary areas, and promote industry-institute Interaction by using its State-of-the-art computing facilities.

M3 : Inculcate effective communication skills, professional ethics and Social responsibility among students.

GIRLS HOSTEL

2024-25 Batch Students Selected in Campus Placements

Counselling Code SRET

Company	Package
Cloud Ambassadors	6.00 LPA
BIG WORKS	4.00 LPA
Tech Mahindra	3.25 LPA
EH Secure	3.36 LPA
Snovasys	3.60 LPA
CADSYS	3.24 LPA
GlobalLogic	2.40 LPA
Sunny Opotech	2.40 LPA

Our Top Recruiters

tvarana, Capgemini, EH Secure, Tech Mahindra, BIG WORKS, wipro, Infosys, accenture, TATA CONSULTANCY SERVICES, Cognizant, GlobalLogic, Snovasys, CADSYS, Sunny Opotech, Mphasis

sreeramaengineeringcollege · sreerama engineeringcollege

A Unit of Rami Reddy Rayalaseema Vidyasamsthalu..Since 1987

Sri MANNEM RAMI REDDY M.A, H.D.C. CHAIRMAN | Sri M. ARAVIND KUMAR REDDY B.E., M.Tech., MBA (UK) JOINT SECRETARY & DIRECTOR | Sri M. RAMASUBBA REDDY B.E., MBA (UK) SECRETARY

ప్రమాద హెచ్చరికలు

'పింక్' బస్సుల్లో స్క్రీనింగ్ పరీక్షలు
గ్రామీణుల చెంతకు కేన్సర్ వైద్యం
వేలాదిమందికి అవగాహనా ప్రచారం
ముందు దశల్లో మేల్కొంటే 'సేఫ్'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రతి తొమ్మిది మందిలో ఒకరు తమ జీవితకాలంలో కేన్సర్ బారిన పడే ప్రమాదముందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. పురుషుల్లో నోటి కేన్సర్(16.2 శాతం), మహిళల్లో రొమ్ము కేన్సర్(26.3శాతం) అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రతి 42 మంది పురుషుల్లో ఒకరికి నోటి క్యాన్సర్, ప్రతి 29 మంది మహిళల్లో ఒకరికి రొమ్ము క్యాన్సర్, ప్రతి 75 మంది మహిళల్లో ఒకరికి గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం భారతదేశ జనాభాలో గర్భాశయ ముఖద్వారం, నోరు, రొమ్ము కేన్సర్ పరీక్షలను కేవలం ఒక శాతం మంది మాత్రమే చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కేన్సర్ చికిత్స కోసం మన రాష్ట్రానికి చెందిన ఎవరూ వేరే ప్రాంతానికి వెళ్లకూడదని పేదలు, అట్టడుగు వర్గాల వారి కోసం ప్రపంచస్థాయి వైద్య సౌకర్యాలతో ఆస్పత్రి కావాలి అనే ఉన్నతాశయంతో ఆంధ్రప్రదేశ్ సమగ్ర కేన్సర్ కేర్ ప్రాజెక్ట్ పేరుతో ప్రయత్నం మొదలైంది. ఇందుకోసం టిటిడి ఆధ్వర్యంలోని స్విమ్స్‌లో ప్రపంచ స్థాయిలో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ రీసెర్చ్‌ను అభివద్ధి చేస్తోంది. శ్రీవారి పాదాల చెంత తిరుపతిలో టీటీడీకి చెందిన స్విమ్స్ యూనివర్శిటీలో అత్యాధునిక వసతులతో కేన్సర్ విభాగానికి భవనం నిర్మిస్తోంది.

34
వేల మందికి ఉచితంగా
స్క్రీనింగ్

2018 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు రెండు బస్సుల ద్వారా 600 క్యాంపులు నిర్వహించి దాదాపు 34వేల మందికి స్క్రీనింగ్ నిర్వహించారు. మొత్తం ఇప్పటివరకు 3000 మందికి పైగా స్విమ్స్ కు రెఫర్ చేయడం జరిగింది. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంతోపాటు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి స్వగ్రామమైన మహిమలూరు, కీలపట్ల, శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష కేంద్రం తదితర 16 ప్రాంతాల్లో ఉచితంగా పింక్ బస్ క్యాంపులు నిర్వహించారు. స్విమ్స్ ఆధ్వర్యంలో ఈ బహత్తరమైన కార్యక్రమాన్ని మహిళల కోసం వారి చెంతకే వచ్చి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతోంది. ఈ పింక్ బస్ లోపల అంతా మహిళా సిబ్బందే క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. సాధారణంగా క్యాన్సర్ వ్యాధిని గుర్తించాలంటే అత్యాధునికమైన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి వెళ్ళవలసి వుంటుంది. బయట ఆసుపత్రులలో ఈ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు ఒక్కొక్కరికి దాదాపు రూ.5000 నుండి రూ.10,000 వరకరూ ఖర్చు అవుతుంది.

2024, ఫిబ్రవరి 4న మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

క్యాన్సర్ వ్యాధిని మొదట్లోనే గుర్తించి సకాలంలో వైద్యం అందించగలిగితే పూర్తిగా నయం చేయవచ్చు. ఇందుకోసం 2024, ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా రెండు పింక్ బస్సులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం మొదటగా తిరుపతి జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఆపై దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించనుంది. దీని కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో, సచివాలయ వ్యవస్థ సహకారంతో ప్రణాళికాబద్ధంగా నిర్వహణకు సంకల్పించింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ 2023 ఏప్రిల్ 21న జిల్లా క్యాన్సర్ నియంత్రణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ఛైర్మన్‌గా కలెక్టరు, మెంబర్ కన్వీనర్‌గా డిఎం అండ్ హెచ్‌వో, సభ్యులుగా స్విమ్స్, ఎస్వీ మెడికల్ కళాశాల, స్వీకార్ సంస్థల ప్రతినిధులు ఉంటారు.

రెండు పింక్ బస్సులు

తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. ఒక్కో బస్సును రూ.3 కోట్లు వ్యయం చేసి సిద్ధం చేశారు. అంబుజ, రోటరీక్లబ్ కలిసి ఒక బస్సును, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్ మరో బస్సును విరాళంగా అందించారు. ఒక్కో బస్సులో మెడికల్ ఆఫీసర్, రేడియాలజిస్టు, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, మెడికో సోషల్ వర్కర్, మామోగ్రఫీ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు తదితర సిబ్బంది కలిపి మొత్తం 13 మంది ఉంటారు. స్విమ్స్ ఆధ్వర్యంలోని కమ్యూనిటి మెడిసిన్ విభాగం మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తుంది. ఈ పరీక్షలకు సంబంధించి ఫలితాలు అందించడంతోపాటు అవసరమైన వైద్యసేవలు అందించేందుకు సర్జికల్ అంకాలజి, మెడికల్ అంకాలజి, రేడియేషన్ అంకాలజి, ఓబిజి, పాథాలజి, రేడియాలజి, డెంటిస్ట్రీ, జనరల్ సర్జరీ విభాగాలు సహకారం అందిస్తున్నాయి.

ఐటి పరిజ్ఞానం వినియోగం

సచివాలయాల పరిధిలో ఆరోగ్య సిబ్బంది చేపట్టే క్యాన్సర్ లక్షణాలున్న రోగుల సర్వేతోపాటు పింక్ బస్సుల క్యాంపుల్లో నమోదైన రోగుల వివరాలు, రెఫరల్స్, వారికి అందుతున్న వైద్యసేవలు తదితర సమాచారాన్ని తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజి విభాగం డ్యాష్‌బోర్డ్, ఎంఎల్‌హెచ్‌పి యాప్‌లను అభివద్ధి చేసింది.

ముందస్తుగా రూట్‌మ్యాప్

క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నెలవారీగా ముందస్తుగా రూట్ మ్యాప్ ప్రకటిస్తుంది. నిర్దేశించిన గ్రామ సచివాలయాల పరిధిలో అక్కడి ఎం.ఎల్.హెచ్.పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల వివరాలు సేకరిస్తారు. ఇందుకోసం రూపొందించిన యాప్ లో వివరాలు నమోదు చేస్తారు. స్విమ్స్ బందం ముందస్తుగా వెళ్లి ఆయా గ్రామాల్లో స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించే ప్రదేశాన్ని ఖరారు చేస్తారు. ఆ తరువాత క్యాంపు ఎప్పుడు, ఎక్కడ, ఏ సమయానికి ఉంటుందనే విషయాలను స్థానిక ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి తెలియజేస్తారు. అలా నిర్దేశించిన రోజున ఆ ప్రాంతానికి వెళ్లి పింక్ బస్సుల ద్వారా రోజుకు రెండు వేర్వేరు ప్రాంతాల్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. ఇందులో నోటి క్యాన్సర్ లక్షణాలను పరిశీలించడంతో పాటు రొమ్ము క్యాన్సర్ ను గుర్తించేందుకు మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను గుర్తించేందుకు పాప్ స్మియర్ పరీక్షలు చేపడతారు. పింక్ బస్సుల్లో మామోగ్రామ్, అల్ట్రాసౌండ్ స్కానింగ్, కాల్పోస్కోప్, ఈసిజి, డీఫిబ్రిలేటర్, బిపి ఆపరేటర్లు, డయాబెటిస్ నిర్ధారణ యంత్రం ఉన్నాయి.

క్యాంప్ సాగుతుందిలా....

మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ప్రారంభం కాగానే ప్రజలు వారి ఆధార్ నంబరు, ఫోన్ నంబరుతో స్విమ్స్‌లో ఓపి కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేస్తారు. ఇందులో అనారోగ్యానికి సంబంధించి వారి వ్యక్తిగత వివరాలు, కుటుంబ వివరాలను నమోదు చేస్తారు. ప్రతి ఒక్కరికీ ఒక యునిక్ హెల్త్ ఐడెంటిఫికేషన్ నంబరు(యుహెచ్ఐడి) జనరేట్ అవుతుంది. ఈ నంబరుతో భవిష్యత్తులోవారు స్విమ్స్‌లో సులువుగా వైద్యసేవలు పొందే అవకాశం ఉంటుంది. రిజిస్ట్రేషన్ తరువాత బిపి చెక్ చేస్తారు. ఆ తరువాత మహిళలు, పురుషులందరికీ వయసుతో సంబంధం లేకుండా డాక్టర్లు నోటికి సంబంధించిన అనారోగ్య లక్షణాలను పరిశీలిస్తారు. 40 ఏళ్లు పైబడిన మహిళలకు రొమ్ము క్యాన్సర్ లక్షణాలను గుర్తించేందుకు మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలను గుర్తించేందుకు పాప్‌స్మియర్ పరీక్షలు చేస్తారు. వ్యాధి లక్షణాలున్న వారిని తదనంతర చికిత్స కోసం స్విమ్స్‌కు రెఫర్ చేస్తారు. క్యాంపుల ద్వారా నమోదై స్విమ్స్ ఓపికి వచ్చిన వారికి పింక్ బస్సుల సిబ్బంది ప్రత్యేకంగా ఫాలో అప్ చేసి వారికి మెరుగైన వైద్యసేవలందేలా చర్యలు తీసుకుంటారు.



క్యాన్సర్ నియంత్రణ మార్గాలు

- చికిత్స ఖర్చుకు, క్యాన్సర్ దశకు సంబంధం ఉంటుంది. ఎందుకంటే దశ మారేకొద్దీ ఖర్చు పెరుగుతుంది. కాబట్టి, ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా దాదాపు మూడింట ఒక వంతు ఖర్చుతో నయం చేయవచ్చు.
- అర్హులైన వారందరూ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాల్లో పాల్గొనాలి.
- పరీక్షల్లో అసాధారణమైన ఫలితాలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.
- డాక్టర్లు సూచించిన చికిత్సను పాటించాలి. ముందస్తు చికిత్స అనేక క్యాన్సర్‌లను నయం చేస్తుంది. తీవ్రతను తగ్గిస్తుంది.
- పొగాకు, ఆల్కహాల్ వంటి అలవాట్లకు స్వస్తి పలకాలి.
- ఆకు కూరలు, పండ్లతోపాటు కొవ్వు, చక్కెర, ఉప్పు తక్కువ తీసుకోవడం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలి.
- రోజువారీ శారీరక శ్రమ చేయాలి.
- హెపటైటిస్, హెచ్‌పివి టీకాలు వేసుకోవాలి.
- ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు కేంద్రీకతంగా రోగనిర్ధారణ, చికిత్స సకాలంలో అందించాలి.
- మొబైల్ క్యాంపుల ద్వారా అందరికీ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి.
- ఎంఎల్‌పిహెచ్‌లు, మెడికల్ ఆఫీసర్లకు ఆరోగ్య శిక్షణ ఇవ్వాలి. సర్వే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలి.
- స్క్రీనింగ్ కార్యకలాపాలను సజావుగా నిర్వహించడం కోసం రాష్ట్ర ఆరోగ్య శాఖ, ఐటీ శాఖ తదితర విభాగాలతో సమన్వయం చేసుకోవాలి.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకుని క్యాన్సర్ వ్యాధికి సంబంధించి 2022, మే 16న జిఓ నం. 97 జారీ చేసింది. దీంతోపాటు 2023 సంవత్సరంలో రాష్ట్ర క్యాన్సర్ రిజిస్ట్రీ పోర్టల్‌ను ప్రారంభించింది. ఈ జిఓ ప్రకారం ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులు క్యాన్సర్ కేసుల రిజిస్టర్‌ను నిర్వహించాలి.

బహుముఖ ప్రావీణ్యులు బివి మురళీధర్

- 37 సంవత్సరాలు అధ్యాపకుడిగా
- క్రీడలు, సంగీతంలోనూ విశేష ప్రతిభ
- 18 ఏళ్లు ఎస్వీయూ కల్చరల్ డైరెక్టర్‌గా

ప్రజాశక్తి - క్యాంపస్



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో విద్యార్థిగా, పరిశోధకుడిగా, అధ్యాపకుడిగా విభిన్న కోణాల్లో విశిష్టంగా రాణించిన వ్యక్తి ఆచార్య బివి మురళీధర్. నవంబర్ 9వ తేదీకి ఆయన ఆచార్యులుగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చేరి దాదాపుగా 37 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మనోభావాలను పంచుకున్నారు. నిరంతర పరిశోధకుడిగా, రాజకీయ అంశాల పట్ల విశ్లేషకుడిగా, విద్యార్థులకు సివిల్స్ కోచింగ్ లో రాజనీతి శాస్త్రాన్ని మంచిగా బోధించే నిష్ణాతుడిగా, టెన్నిస్ రంగంలో జాతీయస్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాకారుడిగా, సంగీతంలోనూ ప్రావీణ్యం కలిగిన వ్యక్తిగా పలు విభిన్న కోణాలలో ఆయన రాణించారు.

ప్రొఫెసర్ బివి. మురళీధర్ 1964లో ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా నంద్యాలలో బిఎం. వెంకటేశులు, కే ఎన్ ఎ సరోజినీ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. బాల్యం నుంచి డిగ్రీ వరకు ఆంగ్ల విద్యను అభ్యసించారు. 1985లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని రాజనీతి శాస్త్రంలో మాస్టర్ డిగ్రీని మూడవ ర్యాంక్ బంగారు పతకంతో పూర్తి చేశారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని రాజనీతి శాస్త్రంలో అతని పరిశోధన అంశం అంతర్జాతీయ సంబంధాలు / విదేశీ విధానానికి చెందిన అంశాలపై 1987లో మాస్టర్ అఫ్ ఫిలాసఫీ, 1995లో డాక్టర్ అఫ్ ఫిలాసఫీలను పూర్తి చేశారు. 24 సంవత్సరాలకే రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 1989లో నియమితులయ్యారు. ఆ తర్వాత 1998లో అసోసియేట్ ప్రొఫెసర్ గా, 2007 నుంచి ప్రొఫెసర్ గా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పని చేస్తున్నారు. మురళీధర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఆధునిక రాజకీయ విశ్లేషణ, అంతర్జాతీయ సంబంధాలు, భారతీయ విదేశాంగ విధానం, భారతదేశంలో సామాజిక ఉద్యమాలు, పరిశోధనా పద్ధతులు, మానవ విలువలు, వత్తి నైతికత బోధిస్తున్నారు. భారతదేశం, విదేశాలలోని వివిధ సంఘాలు, విద్యాసంస్థలలో సభ్యుడుగా వ్యవహరిస్తున్నాడు. యుజిసి ప్రత్యేక ఉపన్యాసాలు, 111 అకడమిక్ స్టాఫ్ కాలేజీ ఉపన్యాసాలు అందించారు. తన 33 ఏళ్ల అపారమైన బోధనా, పరిశోధనా అనుభవం ఆధారంగా రాజనీతి శాస్త్రంలో వివిధ విద్యా విషయాలపై పదకొండు ఎడిటెడ్ పుస్తకాలను, జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ / పుస్తకాలలో మొత్తం నలభై ఎనిమిది పరిశోధనా వ్యాసాలను రాశారు. అకడమిక్ అసైన్మెంట్లపై దక్షిణ కొరియా, మలేషియా, నెదర్లాండ్స్, బెల్జియం, జర్మనీ, స్వీడన్, నార్వే, డెన్మార్క్, బ్రిటన్, హాంకాంగ్, థాయిలాండ్, నేపాల్, అమెరికా, వియత్నాం, చెక్ రిపబ్లిక్లను సందర్శించారు. ఇప్పటివరకు అతను 27 మంది రీసెర్చ్ స్కాలర్లకు మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ, పోస్ట్-డాక్టోరల్ ఫెలో డిగ్రీ కోసం విజయవంతంగా మార్గనిర్దేశం చేశారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలోని రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగానికి చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా, 2008 నుండి విద్యార్థి సంక్షేమం, సాంస్కృతిక వ్యవహారాల విభాగానికి డైరెక్టర్ గా, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలకు 2020 - 2022 వరకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలను నిర్వహించడం ద్వారా అపార పరిపాలనా అనుభవం గడించారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్స్ అతనిని యు మాస్ అమ్ హెర్ట్ లో 'అమెరికన్ పాలిటిక్స్ అండ్ థాట్' అనే అంశంపై కోర్సు చేయడానికి 2007లో అమెరికన్ ఫుల్బ్రైట్ ప్రోగ్రామ్ అతనిని ఎంపిక చేసింది. అతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో 14 టెక్నికల్ సెషన్లకు అధ్యక్షత వహించాడు. ఇప్పటివరకు అతను 2 అంతర్జాతీయ సదస్సులు, 2 జాతీయ సెమినార్లు నిర్వహించారు. ఇది కాకుండా కోవిడ్ సమయంలో ప్రొఫెసర్ బివి. మురళీధర్ సోషియాలజీ విభాగంతో కలిసి 15 అంతర్జాతీయ వెబ్నార్లు, 01 జాతీయ వెబ్నార్లను నిర్వహించారు. ప్రస్తుతం అతను డీన్, ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగానికి చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా అలాగే విద్యార్థి సంక్షేమం, సాంస్కృతిక వ్యవహారాల విభాగానికి డైరెక్టర్ గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అకడమిక్ ప్రొఫైల్ తో పాటు, అతను మంచి టెన్నిస్ ఆటగాడు గా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. జాతీయ, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో 125 కంటే ఎక్కువ టోర్నీలు ఆడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన విస్తతంగా పాల్గొని అనేకమంది నిరుపేదలకు ఎంతో సేవలు అందించారు. బోధనా, పరిశోధనా రంగాలలో విశేష అపారమైన అనుభవం కలిగిన వ్యక్తిగా కాకుండా టెన్నిస్ క్రీడ రంగంలోనూ ఆయన తన ప్రతిభతో రాణిస్తూ ఉండడం పలువురి పరిశోధకులకు, ఇతర విద్యార్థిని, విద్యార్థులకు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నాడని చెప్పవచ్చు.

కుటుంబ సభ్యులతో...

విద్యుత్ ఉచితం...రాయితీ అదనం..!

- సోలార్ ప్రాజెక్టు పై పెరుగుతున్న అవగాహన
- సబ్సిడీలతో దరఖాస్తుదారులకు మంజూరు

ప్రజాశక్తి- తిరుపతి

ప్రతి నెలా కరెంట్ బిల్లుల భారాల బాధ నుంచి ఊరట దక్కేలా.. కేంద్ర పథకమైన 'పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన' పై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. ఈ పథకం ద్వారా ప్రజలు వారి ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే 25 ఏళ్ల వరకు కరెంట్ బిల్లు కట్టాల్సిన అవసరం ఉండదు అంటూ, ఇంటికి అవసరాల కంటే ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే ప్రభుత్వానికే అమ్ముకోవచ్చని విద్యుత్ శాఖ అధికారులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఈ పథకాన్ని రాష్ట్రంలో 20 లక్షల మంది వినియోగదారులకు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమం పై ప్రజలకు మరింత అవగాహన కలిగించడానికి ప్రప్రథమంగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వస్థలం అయిన " నారావారి పల్లె - ధ మోడల్ సోలార్ విలేజ్ గా మార్చడానికి సంకల్పించి మొత్తం 2330 సర్వీసులకు గాను 1600 సర్వీసులకు సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసింది. జిల్లా ప్రజలు సోలార్ రూఫ్ టాప్ సర్వీస్ లపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే సంతోష్ రావు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పి.ఎం.కుసుమ్ పథకం ద్వారా జిల్లాలో 142 ఎకరాలలో 54 ఫీడర్లల క్రింద 6213 పంపు సెట్లకు సోలార్ పానెల్ లను మొదటి దశలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా చాలా మధ్యతరగతి కుటుంబాలకు కరెంట్ బిల్లు భారంగా మారింది.. కనీసం తక్కువలో తక్కువగా రూ.వెయ్యి వరకు వస్తోంది. కానీ ఈ పథకం ద్వారా ఆ కరెంట్ బిల్లుల భారం తప్పుతుంది. ఈ పథకం కింద ఇంటిపై సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే సరిపోతుందంటున్నారు. ఎక్కువమంది దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి ప్రజలు నెలకు 225 యూనిట్ల లోపే విద్యుత్ ఉపయోగిస్తుంటారు. డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు) గృహ వినియోగదారులకు ఇచ్చే బిల్లుల్లో 95 శాతం 0-30, 31-75, 76-125, 126-225 యూనిట్ల నాలుగు శ్లాబుల్లోనే ఉంటాయి. ఈ శ్లాబుల్లో ఉన్నవారు తమ ఇంటిపై రెండు కిలోవాట్ల సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే కరెంట్ బిల్లుల బాధ తప్పుతుంది అంటున్నారు.

ఈ పథకం కింద రెండు కిలోవాట్ల సోలార్ ప్రాజెక్టుకు



సంబంధించి.. నెలకు 200 నుంచి 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఒక అంచనా ఉంది. ఈ ప్యానల్స్ దాదాపు 25 ఏళ్ల వరకు పనిచేస్తాయి . వీటి ద్వారా వచ్చిన మిగులు విద్యుత్‌ను యూనిట్‌కు రూ.2.09 చొప్పున డిస్కంలే కొనుగోలు చేస్తాయి. ఒకవేళ ఎక్కువ విద్యుత్ వాడితే కనుక అదనపు మొత్తానికి టారిఫ్ ప్రకారం డిస్కం బిల్లు వసూలు చేస్తారు. ఏపీ ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకం కింద రెండు కిలోవాట్ల సామర్థ్యమున్న సోలార్ ప్యానెల్స్‌ను 2027 మార్చి నాటికి 20 లక్షల ఇళ్లపై ఏర్పాటు చేయాలని టార్గెట్‌గా పెట్టుకుంది. వీటి ద్వారా దాదాపు 4వేల మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేస్తారని అంచనా వేస్తున్నారు..ఈ పథకం కింద రెండు కిలోవాట్ల ప్యానల్స్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే.. దాదాపు రూ.1.10 లక్షలు ఖర్చు అవుతుంది. దీనికి కేంద్రం రూ.60 వేలు రాయితీ అందిస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అదనంగా మరో రూ.20 వేలు రాయితీ అందిస్తోంది.. అంటే వినియోగదారులకు కేవలం రూ.30 వేలకే అందుబాటులోకి వస్తుంది. ఈ డబ్బుల్ని కూడా బ్యాంక్ ద్వారా రుణం తీసుకోవచ్చు. ఒక ఇంట్లో రెండు కిలోవాట్ల సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే.. నెలకు దాని నుంచి 200 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యితే.. ఆ నెలలో 250 యూనిట్లు వాడితే కనుక అదనంగా 50 యూనిట్లకు డిస్కంల టారిఫ్ ప్రకారం రూ.117 చెల్లించాల్సి ఉంటుంది.

రాష్ట్రంలో మూడు డిస్కంల పరిధిలో మొత్తం విద్యుత్తు కనెక్షన్లు దాదాపుగా 2.02 కోట్లు వరకు ఉన్నాయి. వీటిలో 1.56 కోట్లు గృహ కనెక్షన్లు ఉన్నాయి.. వీరంతా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అంటున్నారు అధికారులు. కేంద్రం ఇళ్లపై రెండు కిలోవాట్ల ప్రాజెక్టుకు రూ.60 వేలు, మూడు కిలోవాట్ల ప్రాజెక్టుకు రూ.78 వేలు రాయితీ అందిస్తోంది. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, కామన్‌గా, గ్రూప్ హౌసింగ్ సొసైటీలు, ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు.. 500 కిలోవాట్ల వరకు అవకాశం ఉంటుంది.

'స్త్రీ శక్తి'కి లబ్ధి రూ.2.50 కోట్లు : ఆర్ఎం జగదీష్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'ప్రభుత్వం చేపట్టిన స్త్రీశక్తి పథకానికి మంచి ఆదరణ లభిస్తుంది' అని ఆర్టీసీ తిరుపతి రీజినల్ మేనేజర్ జగదీష్ చెప్పారు. ఆగస్టు 15న సాయంత్రం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమయ్యింది. జిల్లాలో మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి అదేరోజు తిరుపతి బస్టాండ్‌లో ప్రారంభించారు. అప్పటి నుంచి ఈరోజు వరకూ దాదాపు 8 రోజుల్లో 6లక్షల 27వేల మంది ప్రయాణించారు. ఉచిత ప్రయాణం వల్ల 2కోట్ల 50 లక్షల రూపాయల లబ్ధి పొందినట్లు లెక్కలు చెబుతున్నాయి. బస్సుల్లో మహిళలు ఒరిజినల్ ఆధార్ కార్డులే కాకుండా, జిరాక్స్, డిజిటల్ ఆధార్ కార్డులూ చూపించవచ్చన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు తీరుపై 'ప్రజాశక్తి' ఆర్ఎం జగదీష్‌తో మాట్లాడగా వారం రోజుల పాటు సంఖ్యా సమాచారం వివరాలను తెలియజేశారు.

ప్రజాశక్తి : స్త్రీ శక్తి పథకం అమలు ఎలా ఉంది?

ఆర్ఎం : పథకం అమలు అద్భుతంగా ఉంది. జిల్లాలో 2011 జనాభా లెక్కల కింద 8 లక్షల మంది మహిళలు ఉంటే ప్రస్తుతం 11 లక్షల మంది ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ వారం రోజుల్లో 6 లక్షల 27వేల మంది ఈ బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారు. 2.50 రూపాయల లబ్ధి పొందారు. ప్రారంభం మొదటిరోజు 2,800 మంది ప్రయాణించారు. ఆగస్టు 23 శనివారం గరిష్ఠంగా 90వేల మంది ప్రయాణించారు.

ప్రజాశక్తి : ఎక్కువ ఏఏ ప్రాంతాల్లో రద్దీ ఉంటోంది?

ఆర్ఎం : ఈ పథకం ప్రారంభించిన తరువాత చిత్తూరు, కాణిపాకం, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంది. దీనివల్ల బస్సులు చాలకపోవడంతో రోడ్డుపై మరో బస్సు వచ్చేవరకూ ఉండి ఆర్టీసీ సేవలనే ఉపయోగించుకుంటున్నారు. కాణిపాకం,చిత్తూరు, శ్రీకాళహస్తి రూట్లలో త్వరలోనే బస్సుల సంఖ్యను పెంచాల్సి ఉంది.

ప్రజాశక్తి తొలి సంపాదకుడు మద్దుకూరి చంద్రం

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి 1935-36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెస్‌లోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు ముద్దుకూరి చంద్రశేఖరరావు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్‌కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45 వరకూ సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించబడిన నవశక్తి, ప్రజాశక్తి , విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక

సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడి తెలుగు ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు.

భారత్ 'కూల్ క్యాపిటల్'గా శ్రీసిటీ

- ఏసీల తయారీ హబ్‌గా అవతరణ
- 45 వేల కోట్ల పెట్టుబడులు
- 240 పరిశ్రమలతో సుస్థిర అభివద్ధి
- విజయవంతంగా 17 ఏండ్ల ప్రగతి ప్రస్థానం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

డైకిన్, హావెల్స్, బ్లూస్టార్, ఎల్జీ, ఈప్యాక్ తదితర భారీ, పేరుగాంచిన ఏసీ తయారీ పరిశ్రమలు, మరిన్ని అనుబంధ కంపెనీలతో నేడు శ్రీసిటీ భారతదేశ ఏసీల తయారీ హబ్ గా అవతరించింది. ఎయిర్ కండిషనింగ్ తయారీలో అత్యంత వ్యూహాత్మక నగరంగా ప్రాముఖ్యత సంతరించుకుంది. 2027 నాటికి శ్రీసిటీ దేశీయ ఏసీ అమ్మకాలలో 60శాతం కంటే ఎక్కువగా, దేశ ఎగుమతుల్లో 80శాతం వాటాను కలిగి ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి. దీంతో శ్రీసిటీ 'కూల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా' గా పిలువబడడంలో అతిశయోక్తి లేదు.

భారతదేశ పారిశ్రామిక నమూనాను మార్చి ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన శ్రీసిటీ దిగ్విజయంగా తన 17 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. నాడు ఆంధ్రప్రదేశ్‌లో బాగా వెనుకబడిన ప్రాంతమైన సత్యవేడు నియోజకవర్గంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీసిటీ, అనతి కాలంలోనే ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌళిక వసతులతో, అత్యధిక పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తూ, దేశంలోని పారిశ్రామిక నగరాలలో అగ్రగామిగా నిలిచింది.

ప్రపంచ తయారీ కేంద్రంగా..

2008, ఆగస్టు 8 న ప్రారంభించబడిన శ్రీసిటీ, 8వేల ఎకరాల విస్తీర్ణంలో భారతదేశంలో అతిపెద్ద ఏకీకత వ్యాపార నగరం. ఈ పారిశ్రామిక కేంద్రం దాదాపు 45 వేల కోట్ల పెట్టుబడులతో 31 దేశాలకు చెందిన 240 ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు నిలయమైంది. 35 జపనీస్ కంపెనీలకు ఆతిథ్యం ఇస్తూ, దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలిచింది.

తన ప్రయాణంలో శ్రీసిటీ పలు అద్భుతమైన మైలురాళ్లను అధిగమించింది. రూ. 65వేల కోట్లకు పైగా ఎగుమతులు చేపట్టింది. 65 వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు సష్టించబడ్డాయి. వీరిలో 52శాతం మహిళలు ఉంటూ "స్త్రీ సిటీ" అనే బిరుదు దక్కించుకుంది. నాలుగు ఓడరేవులు, రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు సమీపంలో వుంటూ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, గోల్డ్-రేటెడ్ గ్రీన్ ఎన్విరాన్‌మెంట్‌తో "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" నినాదానికి ప్రతిబింబంగా అవతరించింది.

'ఆత్మనిర్భర్ భారత్' కు కార్యరూపం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతిశీల విధానాల ప్రోత్సాహంతో 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు దర్పంలా నిలిచింది. టూత్ బ్రష్‌ల నుండి ఆటోమొబైల్స్ వరకు, స్టీల్ ఫాస్టెనర్‌ల నుండి మెట్రో కోచ్‌ల వరకు, ఫుడ్ ప్రాసెసింగ్ నుండి ఎయిర్ కండిషనర్‌ల వరకు విభిన్న తయారీ రంగాలకు చెందిన కోల్గేట్, మోండెలెజ్, డైకిన్, ఆల్‌స్టామ్, కెల్లాగ్స్, ఇసుజు, కింబర్లీ-క్లార్క్ వంటి గ్లోబల్ సంస్థలు దేశీయ మార్కెట్‌లకు అవసరమైన ఉత్పత్తులను ఇక్కడ తయారు చేస్తాయి. 60 కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తాయి. భారతదేశ విదేశీ మారక నిల్వలను బలోపేతం చేస్తాయి.

ఎల్‌జి రాకతో మరో మైలురాయి..

ప్రపంచ ప్రఖ్యాత సంస్థలలో ఒకటైన ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీలో అడుగుపెట్టడం మరో ప్రధాన మైలురాయి. 300 ఎకరాలలో రూ. 7,000 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, మరిన్ని పరోక్ష ఉద్యోగాలు సష్టించనున్నట్లు అంచనా. అదే సమయంలో దేశీయ, ఎగుమతి మార్కెట్లకు స్థానిక ఉపకరణాల తయారీని ఇది పెంచుతుంది.

శ్రీసిటీ నమూనాకు జాతీయ గుర్తింపు

శ్రీసిటీ ప్రగతి ప్రయాణం జాతీయ నాయకుల దష్టిని ఆకర్షించడం విశేషం. శ్రీసిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ తయారీ రంగం ఆర్థికంగా బలపడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కితాబిచ్చారు. శ్రీసిటీ భవిష్యత్ వద్ధి భారతదేశ జిడిపికి కీలకమని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభివర్ణించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పారిశ్రామిక నమూనాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. నీతి ఆయోగ్ సిఇఒ డాక్టర్ బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం శ్రీసిటీ పర్యావరణ నిర్వహణ, ప్రపంచ సమ్మిళితత్వాన్ని కొనియాడారు.

సామాజిక సేవలోనూ..

పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు పరిసర ప్రాంతాల సామాజిక ఆర్థికాభివద్ధిలోను శ్రీసిటీ పాత్ర, ప్రభావం శ్లాఘనీయం. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ పరిశ్రమల భాగస్వామ్యంతో శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సేవలు, సామాజిక మౌలిక సదుపాయాలు, జీవనోపాధి వంటి వివిధ కీలక సామాజిక అవసరాలపై సమగ్ర అభివద్ధి కార్యక్రమాలు గత 17 ఏండ్లుగా కొనసాగిస్తున్నారు.

మరింత ప్రగతి దిశగా ముందుకు..

డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీసిటీ

ప్రపంచ తయారీ గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రగతి ఎంతో సంతోషంగా వుంది. పరిశ్రమలు, ఉపాధితో పాటు సామాజిక వసతుల కల్పనపై ప్రస్తుతం దష్టి సారిస్తున్నాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహక పారిశ్రామిక విధానాలు, సహకారంలో భవిష్యత్తులో శ్రీసిటీని సుస్థిర ప్రగతి దిశగా మరింత వేగంగా ముందుకు సాగేందుకు కషి చేస్తాము.

విదేశీ పక్షుల వేదిక 'ఏ టు జెడ్'

వారంతపు వినోదానికి..విద్యార్థుల విజ్ఞానానికి..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

సాధారణంగా పిల్లలతో కలిసి కాసేపు సరదాగా ప్రకృతి చెంత గడపడానికి తల్లిదండ్రులు ఇష్టపడుతుంటారు. గతంలో తిరుపతిలో వివిధ రకాల జంతువులను పిల్లలకు చూపించడానికి నగర వాసులకు ఉన్న ఒకే ఒక్క సౌకర్యం శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల. దీంతో పాటుగా తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల పార్కులలో పిల్లలను ఆటవిడిదికి తీసుకెళ్తుంటారు. ఇప్పుడు ఏడాది క్రితం తిరుపతి-కరకంబాడి మార్గంలోని ఏ టు జెడ్ ఎక్సోటిక్ పార్కు అండ్ రెస్టారెంట్ లో విదేశీ జాతులకు చెందిన పక్షులు, కోళ్లు ప్రత్యేక ఆకర్షణగా ఆస్రీట్చ్ (ఉష్ట్రపక్షి), చైనాకోళ్లు, అమెరికా కోళ్లు, పాములు, మక్కావ్‌లు, రామ చిలుకల లోని వివిధ రకాలను మనం ఇక్కడ చూడోచ్చు. సముద్రం లోతులో నివసించే అరుదైన చేపల రకాలు, మన దేశీయ జాతులకు చెందిన కోళ్లు, పొట్టి మేకలు, ఒంటె ఇక్కడికి వచ్చే సందర్శకులను ప్రత్యేకంగా అలరిస్తాయి. గత ఏడాది సెప్టెంబర్ 13న చంద్రగిరి నియోజికవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిధులుగా ఈ ఏ టు జెడ్ ఎక్సొటిక్ పార్క్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ పార్కు నిర్వాహకులు హర్షవర్ధన్ మాట్లాడుతూ ఈ ఏ టు జెడ్ ఎక్సొటిక్ పార్కుకు వచ్చే ప్రతి ఒక్కరికీ ప్రత్యేక మధురమైన అనుభూతిని ఇవ్వాలని, విదేశాలకు చెందిన కోళ్ళను, చేపలను, పక్షులను తీసుకొచ్చి వాటిని సంరక్షిస్తున్నామన్నారు. ఇది ఒక ప్రయివేటు జూ పార్కులా నిర్వహిస్తూ తిరుపతికి వచ్చే యాత్రికులకు, భక్తులకు మంచి సందర్శనీయ ప్రదేశంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

సవ్యసాచి మోటూరు హనుమంతరావు



కుడి చేతితో వేసినంత కచ్చితత్వంతో ఎడమ చేతితోనూ బాణం వేయగలవాడు అర్జునుడని, అందుకాయనను సవ్యసాచి అంటారని నిఘంటువులో పేర్కొంటారు. ఏకకాలంలో బహుముఖ రీతిలో ప్రతిభను కనపర్చిన ఎంహెచ్ గారికి ఇది అక్షరాలా వర్తిస్తుంది. అందరూ ప్రేమగా ఎంహెచ్ అని పిలుచుకునే కామ్రేడ్ మోటూరు హనుమంతరావు.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో 1937లో సభ్యునిగా చేరిన ఆయన ఆ తరువాత భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యునిగా, తదనంతరం పొలిట్‌బ్యూరో సభ్యునిగా పని చేశారు. తొలుత మితవాదంతో, ఆ తరువాత అతివాదులతో రాజకీయ, సైద్ధాంతక విభేదాలు తలెత్తినపుడు నికరంగా నిలిచిన మార్క్సిస్టు ఆయన. శాసన సభ్యునిగా, శాసన మండలి సభ్యునిగా అదే విధంగా రాజ్యసభ సభ్యునిగా చట్టసభల్లో కూడా సేవలందించారు.

కమ్యూనిస్టు పాత్రికేయునిగా ఆయనది అందెవేసిన చెయ్యి. దిన, వార పత్రికల్లో రాయడంతోపాటు ప్రచార కరపత్రం మొదలుకొని గ్రంథాల వరకూ ఆయన రాశారు. కలం బలం చూపడమేగాక ఆయన అనర్గళమైన ఉపన్యాసకర్త. ఆయన కార్యకర్తలను ఎంతో ఆప్యాయంగా చూసేవారు. ఎన్నో సుగుణాల కలబోతయైన కామ్రేడ్ ఎంహెచ్ మనకు దూరమై నేటికి 23 ఏళ్లు గడచిపోయాయి. ఈ సందర్భంగా ఆయనను స్మరించు కుంటూ కొన్ని అంశాలను పాఠకుల ముందుంచే యత్నమిది.

బాల్యం, విద్యాభ్యాసం

గుంటూరు (ప్రస్తుతం బాపట్ల) జిల్లా వెల్లటూరు ఆయన స్వగ్రామం. తల్లిదండ్రులు మోటూరు లక్ష్మీనారాయణ, రుక్మిణమ్మ. 1917లో జన్మించిన ఎంహెచ్ పల్లెకోనలో చదువుకున్నారు. హైస్కూలు దశలో దేశభక్తితో ఉగ్రూతలూగిన హనుమంతరావు హెడ్‌మాస్టర్ బెదిరింపులకు వెరవకుండా భగత్‌సింగ్ ఉరితీతకు అసమ్మతిగా సమ్మె చేయడం, హరిజన సహపంక్తి భోజనాలు, కల్లుగీత కుండలు పగులకొట్టడం వంటి జాతీయోద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జాతీయవాదిగా 1935 వరకు వున్న ఆయన క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ వైపు, ఆ తరువాత 1937లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు.

కమ్యూనిస్టుగా నిర్బంధాలు..

గుంటూరు విద్యార్థి ఉద్యమ కార్యకర్త. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభంలో సామ్రాజ్యవాద వ్యతిరేక యుద్ధ ప్రచారం. అప్పుడు జరిగిన చారిత్రాత్మక విద్యార్థి సమ్మె నాయకుల్లో ఒకరు. భాగస్వామి. 1940 మార్చి 18వ తేదీన యుద్ధ వ్యతిరేక ప్రచారంలో స్వతంత్ర భారత్ అనే రహస్య పత్రికను స్టూడెంట్స్ ఎంపోరియం ద్వారా పంచుతున్నారన్న అభియోగంతో అరెస్టు వారంటు వచ్చింది. ఆనాటి నుండి 1942 ఆగస్టు మొదటివారం వరకు రహస్య జీవితం. మళ్లీ 1947 జనవరి 21 నుండి 1947 ఆగస్టు 15 వరకు ప్రకాశం ఆర్డినెన్స్ కింద అరెస్టు వారంటు.

అందువలన 1949 మే 10వ తేదీన పట్టుబడేవరకు హనుమంతరావు రహస్యజీవితం గడిపారు. 1951 సెప్టెంబర్ వరకు కడలూరు సెంట్రల్ జైలులో డిటెన్యూగా ఉన్నారు. 1962 నవంబరు 21 నుండి 1963 మే వరకు హైదరాబాద్ చంచలగూడ జైలులో డిటెన్యూగా నిర్బంధం. మళ్లీ 1964 జూన్ 14 నుండి 29 వరకు విజయవాడ, కైకలూరు జైళ్లలో రిమాండ్. తిరిగి 1964 నవంబర్‌లో కలకత్తాలో మార్క్సిస్టు పార్టీ ప్రారంభ మహాసభ జరిగిన అనంతరం 1964 డిసెంబర్ 31 నుండి 1966 జూన్ వరకు చంచలగూడ జైల్లో డిటెన్యూగా నిర్బంధం.

తర్వాత రైల్వే స్ట్రయిక్, విశాఖలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం కోసం జరిగిన ఆందోళనల సందర్భంగా రెండుసార్లూ రెండు మాసాలు రహస్య జీవితం ఆ తర్వాత ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన 1975 జూన్ 26 నుండి 1977 ఫిబ్రవరి 18 వరకు 20 మాసాలపాటు రహస్య జీవితం. ఆవిధంగా బ్రిటిషు వాళ్ల పరిపాలన కింద రెండుసార్లు, కాంగ్రెస్ పాలనలో నాలుగుసార్లు మొత్తం ఐదున్నర సంవత్సరాల రహస్య జీవితం గడపవలసి వచ్చింది. మొత్తం నాలుగున్నర సంవత్సరాలపాటు జైలు జీవితం గడపవలసి వచ్చింది.

పార్టీ బాధ్యతలు

సభ్యుడుగా చేరినది 1937లో. 1938 నుండి 43 వరకు గుంటూరుజిల్లా కమిటీ సభ్యునిగా, 1943 నుండి 1948 వరకు జిల్లా కమిటీ కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడు. 1948 నుండి 1964 వరకు ఉమ్మడి పార్టీలో ఒకటి రెండు సంవత్సరాలు మినహా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు. 1953 మదురై పార్టీ కాంగ్రెస్ నుండి 64 వరకు కేంద్ర కమిటీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు. 1964 నుండి సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులుగా, 1994నుండి 2001లో తుదిశ్వాస విడిచేవరకు పొలిట్‌బ్యూరో సభ్యునిగా పని చేశారు. 1964 నుండి 1982 వరకు సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. అప్పటి నుండి 2001 వరకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా కొనసాగారు.

సంపాదకుడు, రచయిత

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ పత్రిక విశాలాంధ్ర ప్రధాన సంపాదకులుగా 1953 నుండి 1962 వరకూ మధ్యలో రాజకీయ కారణాల వల్ల రెండు సంవత్సరాలు మినహా మిగతా ఎనిమిది సంవత్సరాలు పనిచేశారు. తర్వాత సిపిఐ(ఎం) ఆధ్వర్యాన నడిచిన జనశక్తి వారపత్రికకు, దినపత్రికకు, ప్రజాశక్తి వార పత్రికకూ తాను సంపాదకుడిగా పేరుకు లేకపోయినా వాటి సంపాదక బాధ్యతల్ని నిర్వహించారు. 1981 నుండి దినపత్రికగా ప్రచురితమవుతున్న ప్రజాశక్తికి ఆయన వ్యవస్థాపక సంపాదకుడు. ఆ బాధ్యతల్లో 2001 వరకు కొనసాగారు. ఉద్యమాలు జరుగుతున్న సందర్భాల్లో ప్రజలను ఉగ్రూతలూగించేలా కానీ, పార్టీపై ఎదురుదాడి జరిగిన సందర్భాల్లో సైతం పార్టీ వైఖరిని వివరించి ప్రజా విశ్వాసం పొందే రీతిలో కానీ కొన్ని ప్రత్యేక సందర్భాల్లో రాజకీయ శత్రువులను వారి వైఖరులను ఎండగడుతూ కూడా ప్రచార కరపత్రాలు (బుక్‌లెట్లు) శక్తివంతంగా రాసేవారు. రాజధాని రభసకు కారకులు ఎవ్వరు?, శత్రువుల కులుకుకు మిత్రుల ఆవేదనకు కారకులెవ్వరు?, పీడిత ప్రజలపై పాలకుల రాక్షసహస్తం, వీర తెలంగాణా కోరింది విచ్ఛిత్తిగాదు- విశాలాంధ్రలో ప్రజారాజ్యం, విశాలాంధ్రలో విషాదచ్ఛాయలు వంటివి వాటిలో కొన్ని. దిగంబర కవిత్వం మార్క్సిజం గాదు, సాహిత్యోద్యమంలో మార్క్సిస్టు అవగాహన, సాహిత్య రంగంలో మార్క్సిస్టు అవగాహన వంటివి ఇప్పటికీ రిఫరెన్స్ పుస్తకాలే! రాబందుల రాజ్యం, రోజన్‌బర్గులు, మహావీరుడు అలెండి, స్టాలిన్ యుగం వంటి సుబోధకమైన అనువాదాలు ఎంహెచ్ కలం నుండి వెలువడ్డాయి.

చట్టసభల్లో ప్రజా వాణి

ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు 1952లో రేపల్లె నియోజకవర్గం నుండి, 1978-84 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యత్వం, 1988- 94 వరకు రాజ్యసభ సభ్యుడుగా ఆయన సేవలందించారు. ఆయా సందర్భాల్లో ఆ పదవులకు ఆయన వన్నె తెచ్చారు. ఏ అంశం మీద చట్ట సభల్లో ప్రసంగించినా లోతైన సమాచారంతోపాటు ఆయా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పక చర్యలు చేపట్టేవిధంగా ఒప్పించేవారు. ప్రజా కంటకమై ప్రభుత్వ విధానాలను దునుమాడేవారు. ఇతర పార్టీలకు చెందిన సహచర సభ్యులతో సుహద్భావ సంబంధాలు నెరిపేవారని ఆయనతో సన్నిహితంగా వున్నవారు చెబుతుంటారు. ఆయన పార్టీ ప్రతినిధిగా రుమేనియా, చైనా, సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాల్లో పర్యటించారు. తానా ఆహ్వానంపై 1983 లో ప్రపంచ తెలుగు మహాసభకు అమెరికా వెళ్లారు.

కార్యకర్తలపట్ల వాత్సల్యం

రాజకీయ సిద్ధాంత విషయాల్లో ఘర్షణ పడేటపుడు ఎంత నిశితంగా, కచ్చితంగా ఉండేవారో వ్యక్తిగత విషయాల్లో సహచరులపట్ల చాలా ప్రేమగా ఉండేవారని ఆ తరం కమ్యూనిస్టులు ఎంహెచ్‌ని కొనియాడుతారు. కార్యకర్తలపట్ల ఎంతో వాత్సల్యం కురిపించేవారు. వయసులో అంతరం ఎక్కువైనా గాని కార్యకర్తల్ని చేరదీయడం, వారికి వివిధ అంశాలను బోధపర్చి అభివద్ధి చేయడానికి ఎంతగానో కషి చేసేవారు. నా అనుభవమే తీసుకుంటే ఆంధ్రా యూనివర్సిటీలో చదువు పూర్తయ్యాక శ్రీకాకుళం జిల్లాకు పూర్తి కాలం కార్యకర్తగా వెళ్లి పని చేయాలని చెప్పింది ఆయనే! ఆ జిల్లాలో ఒకప్పుడు బలమైన ఉద్యమం ఉండేది నగ్జలిజం మూలంగా తీవ్రంగా నష్టపోయామని, విలువైన కార్యకర్తల్ని కోల్పోయామని ఎంతగానో బాధ పడ్డారు. రాష్ట్ర పార్టీ గైడెన్సు, విశాఖపట్నం జిల్లా సహాయంతో శ్రీకాకుళం జిల్లాలో పని చేయాలని ఆనాటి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వున్న ఆయన సుమారు గంటకుపైగా వివరించారు.

తరువాతి కాలంలో శ్రీకాకుళం నుండి రాష్ట్ర కేంద్రంగావున్న విజయవాడకు నేను వచ్చినపుడల్లా కామ్రేడ్ ఎంహెచ్‌ను కలవకుండా వెళ్లింది దాదాపు లేదు. ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శిగానూ, తరువాత ప్రజాశక్తి సంపాదకునిగానూ ఉన్న సందర్భాల్లో కూడా మాట్లాడడం పూర్తయ్యాక నేను వెళ్తానని చెప్పిన వెంటనే 'ఛార్జీలకు డబ్బులున్నాయా?' అని ఎంతో ఆప్యాయంగా అడిగేవారు. తొలినాళ్లలో కొన్నిసార్లు రాష్ట్ర కార్యాలయం నుండి ఇప్పించారు కూడా! రాజకీయ విషయాల్లో యువ కార్యకర్తలకు వచ్చిన సందేహాలు తీర్చడంలోనూ ఆయనది ప్రత్యేకమైన శైలి.

ఎవరైనా ఉత్తరం రాస్తే ఆయన స్వహస్తాలతో కుదురైన గొలుసుకట్టు రాతలో సమాధానాన్ని పోస్టుకార్డుపై రాసేవారు. సందేహాలు పటాపంచలైపోయేవి. అది మహాసభలో కానీ జనరల్‌బాడీ సమావేశాల్లో కానీ చర్చల్లో వచ్చిన అనేకానేక అంశాలను సమ్‌అప్ చేసి సమాధానం చెప్పడంలో ఎంహెచ్ ఒరవడే వేరు! ఆయన చూపిన బాటలో నడిచి, ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకుపోవడానికి కషి చేయడమే కామ్రేడ్ ఎంహెచ్ కి మనం ఇచ్చే నివాళి. జోహార్ కామ్రేడ్ ఎంహెచ్!

బి తులసీదాస్, ప్రజాశక్తి ఎడిటర్

నాణ్యమైన గృహ నిర్మాణాలు 'మంగళ' ప్రాజెక్టులో

వివరాలకు 9492013322 / 66/88 ఫోన్ నెంబర్లను సంప్రదించాలి.

మీ కోసం.. మన 'సిపిఆర్'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సొంతింటి కలలు కంటున్న ఆశవహుల లక్ష్యాన్ని నెరవేర్చేలా నాణ్యమైన గృహ నిర్మాణాలు చేపట్టడం సిపిఆర్ కన్స్ట్రక్షన్‌కే సాధ్యమని ఆ సంస్థ అధినేతలు కెవి.చలపతిరెడ్డి, కాశి విశ్వనాథ్‌రెడ్డి, తెలిపారు. తిరుపతిలో నూతనంగా నిర్మిస్తున్న మంగళ ప్రాజెక్టు వద్ద వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతూ మహానగరంగా వెలుగొందుతున్న ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతి. ఓ పక్క విద్యాకేంద్రంగా, మరోపక్క వ్యాపార కేంద్రంగానూ విరాజిల్లుతుంది. అలాంటి ప్రసిద్ధిగాంచిన ప్రదేశంలో తిరుపతి- కరకంబాడి ప్రధాన రహదారిలోని మంగళంవద్ద సిపిఆర్ కన్స్ట్రక్షన్ నూతన మంగళ ప్రాజెక్టుతో అధునూతన నిర్మాణం చేపట్టామన్నారు. మంగళం సమీపంలో అహ్లాదకర వాతావరణంలో సిపిఆర్ మంగళ టు బెడ్ రూమ్ ప్లాట్స్ నిర్మాణం ఫిబ్రవరి 10వ తేది ప్రారంభించామని తెలిపారు. 2 ఎకరాలు స్థలంలో శుద్ధ మంచినీటి సౌకర్యం, అత్యంత భద్రత, 100 శాతం వాస్తు, పచ్చదనం ఉట్టిపడే వాతావరణం, 24 గంటలు సెక్యూరిటీ సర్వీసు, నిరంతరం సిసిటివి నిఘా, సోలర్ ఫెన్సింగ్‌తో జిప్లస్5 అంతస్తులతో నిర్మిస్తున్నామన్నారు. ఇందులో డబుల్ బెడ్ రూమ్, త్రిబుల్ బెడ్ రూమ్ ప్లాట్‌లతో పాటు క్రికెట్ నెట్, ఓ వెల్ డిజిగ్నేడ్ లాండ్‌స్కోప్, వాకింగ్, జాగింగ్ ట్రాక్, మాడరన్ లీవింగ్ స్పేస్, మల్టీపర్పస్ కోర్టు, పిల్లల కోసం ఆటస్థలం, పుష్కలంగా ల్యాండ్‌స్కేపింగ్, ఎల్డర్స్ సీటింగ్, అవుట్‌డోర్ సీటింగ్, మరెన్నో అత్యాధునిక సౌకర్యాలతో సరికొత్త పద్ధతిలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో, విశాలవంతమైన ప్రాంతంలో అందర్ని మెప్పించేలా, ఆకర్షణీయమైన గృహాలను నిర్మిస్తున్నామన్నారు. అందరికి అందుబాటు ధరల్లో, మధ్యతరగతి ప్రజలకు మరింత చేరువలో ఉన్న ఈ ప్రాజెక్టును ఆసక్తిగల ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎవరీ రెండక్షరాల

'శ్రీ శ్రీ'

ఆరెండూ
అతని నేత్రద్వయాలే
కావా..మరి..?
ఒక కంటిని..కర్షకునికి
అర్పించి
మరో కంటిని..శ్రామికునకు
అర్పించి..

ఈ...జగతిని
తన మనోనేత్రంతో
దర్శించినవాడేకదా
మన
రెండక్షరాల "శ్రీ శ్రీ"

ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాధుల అవినీతిని
హడలగొట్టు అక్లేసిక
చెదరగొట్టు ఝుర్ఝూభ్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన మార్క్సియము
వ్యాఖ్యానము చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శభరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

ఆరుద్ర



Dr. AMBEDKAR GLOBAL LAW INSTITUTE
K.K. Cheruvu, Renigunta Road, TIRUPATI - 517 501, Contact No : 7671999071,8639808167